RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:87 SUNDAY ,SEPTEMBER 06,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :87 ఆదివారం, సెప్టెంబర్ 06, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



## ఈ నెలాఖరుకు సిరిసిల్లకు వస్తా.. అక్కడే తేల్చుకుందాం

2

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఈ నెలాఖరు నాటికి తాను స్వయంగా సిరిసిల్లకు వస్తున్నానని, అక్కడే రాజకీయంగా అన్ని విషయాలనూ తేల్చుకుందామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. నకిరేకల్ లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో మాట్లాడిన ఆయన, బిఆర్ఎస్ నాయకుల విమర్శలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## సీట్లు పెరిగితే 117.. లేకుంటే 90 సీట్లు కాంగ్రెస్‌కే సీఎం రేవంత్ రెడ్డి..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** నల్గొండ జిల్లా రాష్ట్రంలో రాబోయే రాజకీయ పరిణామాలు అసెంబ్లీ నియోజకవర్గాల పెంపుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నక్రేకల్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గాల పునర్విభజన జరిగి శాసనసభ స్థానాలు పెరిగితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏకంగా 117 సీట్లు కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఒకవేళ సీట్లు పెరగకుండా ప్రస్తుతం ఉన్న పరిస్థితే కొనసాగితే మాత్రం, కచ్చితంగా 90 స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని స్పష్టం చేశారు.



## మా సిరిసిల్ల తారక రాముడు చేనేతకు సరికొత్త వెలుగులు అందించిన కేటీఆర్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి సిరిసిల్ల:** చేనేత రంగంలో సిరిసిల్ల కళాకారుల సృజనాత్మకతకు హద్దుల్లేవు. సాంప్రదాయ కళకు ఆధునిక సాంకేతికతను జోడించి వారు సృష్టిస్తున్న అద్భుతాలు ప్రపంచస్థాయి గుర్తింపును తెచ్చిపెడుతున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ నిరంతరం నేతన్నలకు అండగా నిలుస్తూ వారి ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేస్తున్నారు. సిరిసిల్ల పద్మశాలీలు ప్రేమగా మిగతా2లో



2

## విద్యాశాఖలో కీలక మార్పులు. టీచర్ల సమస్యలపై సీఎం రేవంత్ హామీ

పెండింగ్ టీచర్ల పదోన్నతులు పూర్తి చేశామన్న రేవంత్

బదిలీలపై జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామన్న సీఎం

రెండేళ్లలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ

సాంకేతిక విద్యకు ప్రభుత్వ సహకారం ఉంటుందన్న రేవంత్

## కొండా సురేఖ స్థానంలో ఎవరు?.. కేబినెట్ విస్తరణపై పీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు

కేబినెట్ విస్తరణపై మహేశ్‌కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ పర్యటనలో విస్తరణపై చర్చ జరగలేదన్న పీసీసీ చీఫ్

కొండా సురేఖ బర్తరఫ్ ఏఐసీసీ నిర్ణయమని స్పష్టీకరణ

కేబినెట్ విస్తరణకు హైకమాండ్ నుంచి సమాచారం లేదని వెల్లడి

విస్తరణ ఎప్పుడు చేయాలనేది సీఎం నిర్ణయమన్న మహేశ్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతులను పూర్తి చేశామని చెప్పారు. టీచర్ల బదిలీల విషయంలోనూ ప్రభుత్వం ఎంతో జాగ్రత్తగా మిగతా2లో

## కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

-వెయ్యి రోజులుగా సభకు రాకుండా జీతం తీసుకుంటున్నారని ఆరోపణ

-కేసీఆర్ వైఖరికి నిరసనగా 6న ఇందిరా పార్క్ వద్ద కాంగ్రెస్ మహా ధర్నా

-ధర్నాలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనను వివరిస్తామన్న మంత్రులు

-సన్నాహక సమావేశంలో పాల్గొన్న మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు



**తెలంగాణ పత్రిక :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభా కర్ డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధిగా తన బాధ్యతలు నిర్వర్తించని వ్యక్తి ఆ పదవిలో కొనసాగడం సమంజసం కాదని 2లో

## సమస్యలు గాలికొదిలేసి దేనికి ఈ సంబరాలు?



### రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం

వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

సమస్యలను గాలికొదిలేసి వేడుకలు జరుపుకుంటున్నారంటూ హరీశ్ విమర్శ

ప్రభుత్వం కుంభకోణాలమయం అయిందని ఆరోపణ

**తెలంగాణ పత్రిక :** కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన వేడుకలను జరుపుకోవడంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ మిగతా2లో

## గ్లోబల్ లీడర్లలో మోదీ అత్యంత స్ఫూర్తిదాయకం



●బెల్జియం ప్రధాని ప్రశంసల వర్షం శ్రీమోదీ తెలివైన నాయకుడన్న బార్ట్ డె వెవర్ ●మోదీతో భేటీ కావడం తనకు లభించిన గౌరవమని వ్యాఖ్య ●విశ్వవేదికపై భారత్ పాత్ర కీలకంగా మారిందన్న బెల్జియం ప్రధాని

**తెలంగాణ పత్రిక :** ప్రపంచ రాజకీయాల్లో తీవ్ర అస్థిరత, భౌగోళిక ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత తరుణంలో భారత ప్రధాని మోదీ అనుసరిస్తున్న దౌత్య విధానాలు, నాయకత్వ పటిమపై బెల్జియం ప్రధాని బార్ట్ డె వెవర్ ప్రశంసలు కురిపించారు. ప్రపంచంలోని అత్యంత మిగతా2లో

## కేటీఆర్‌కు తృటిలో తప్పిన ప్రమాదం

కేటీఆర్ కరీంనగర్ పర్యటనలో ప్రమాదం

ఆయన ప్రయాణిస్తున్న కారును ఢీకొట్టిన లారీ

ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డ కేటీఆర్

2



## కేసీఆర్‌కు పట్టిన గతే రేవంత్‌కూ పడుతుంది



ధరణి పేరుతో ప్రజలను పీడించిన కేసీఆర్ ప్రభుత్వం ఓటమిపాలైందని ఆరోపణ

రేవంత్ కూడా అదే బాటలో పయనిస్తూ తన గోతిని తానే తవ్వుకుంటున్నారని వ్యాఖ్య

22ఏ నిషేధిత భూముల జాబితాపై రాంచందర్ రావు విమర్శలు

2

## సీఎం రేవంత్ ను దూషించలేదు

●రేవంత్ తో తనకు వ్యక్తిగత వైరం లేదన్న రాజగోపాల్ రెడ్డి

●తన నిజయకవర్గానికి కొడంగల్ స్థాయిలోనే నిధులు వచ్చాయని ప్రశంస

●సీఎం బహిరంగ సభకు వేలాది మంది కార్యకర్తలతో వెళతానని వెల్లడి

2



కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై అవకాశం దొరికినప్పుడల్లా విమర్శనాస్త్రాలు సంధించే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒక్కసారిగా యు-టర్న్ తీసుకున్నారు.

# మా సిరిసిల్ల తారక రాముడు చేనేతకు సరికొత్త వెలుగులు అందించిన కేటీఆర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ నిరంతరం నేతన్నలకు అండగా నిలుస్తూ వారి ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేస్తున్నారు. సిరిసిల్ల పద్మశాలీలు ప్రేమగా 'మా సిరిసిల్ల తారక రాముడు' అని పిలుచుకునే కేటీఆర్, తాజాగా సిరిసిల్ల పట్టణంలోని బీవై నగర్‌లో పర్యటించారు. స్థానిక చేనేత కళాకారుడు నల్ల విజయ్ ఏర్పాటు చేసిన అధునాతన ఎలక్ట్రానిక్ మగ్గాలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ పర్యటనలో మగ్గం ముందు కూర్చుని కేటీఆర్ స్వయంగా నేత నేయడం స్థానిక నేతన్నలలో, రాష్ట్ర చేనేత వర్గాలలో ఎనలేని ఉత్సాహాన్ని నింపింది. ఒక నాయకుడు కేవలం పరిశీలించడమే కాకుండా, స్వయంగా మగ్గం పట్టి ఆ వృత్తిలోని శ్రమను అనుభూతి చెందడం కళాకారులలో ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది. నల్ల విజయ్ ప్రత్యేకంగా రూపొందించిన 'వెండి వెన్నెల' చీర అంచులు, నేతలోని సూక్ష్మతను ఆయన ఎంతో ఆసక్తిగా పరిశీలించి, కార్మికుల అద్భుత ప్రతిభను అభినందించారు.ఒకప్పుడు వలసలు, ఆకలి చావుల వ్యథలతో అలమటించిన సిరిసిల్ల రూపురేఖలు కేటీఆర్ ప్రత్యేక చొరవతో పూర్తిగా మారిపోయాయి. బతుకమ్మ చీరల ఆర్డర్లతో స్థానిక మగ్గాలకు నిరంతరం ఉపాధి కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. నేడు సాంకేతికతను సంతరించుకుని, డిజిటల్ మగ్గాల ద్వారా యువత సైతం ఈ రంగం వైపు ఆకర్షితులయ్యేలా చేయడంలో కేటీఆర్ ప్రోత్సాహం ఎంతో ఉంది. సాంప్రదాయాన్ని ఆధునికతతో మేళవించి, సిరిసిల్ల కీర్తిని విశ్వవ్యాప్తం చేస్తున్న నేతన్నల ప్రతి అడుగులోనూ అండగా ఉంటున్న ఆయన నాయకత్వం సిరిసిల్ల చేనేత రంగానికి బంగారు భవిష్యత్తును అందిస్తోంది.

# విద్యాశాఖలో కీలక మార్పులు.. టీచర్ల సమస్యలపై సీఎం రేవంత్ హామీ

విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతులను పూర్తి చేశామని చెప్పారు. టీచర్ల బదిలీల విషయంలోనూ ప్రభుత్వం ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తోందన్నారు. కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. తల్లిదండ్రులతో సమానంగా పిల్లల భవిష్యత్తుకు పునాది వేసేది ఉపాధ్యాయులేనని రేవంత్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెండేళ్ల సమయం ఇస్తే సమస్యలను పరిష్కరించి చూపిస్తానన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని సీఎం చెప్పారు. సాంకేతిక విద్యకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విద్యావిధానంలో ఎలాంటి మార్పులు చేయడం లేదని స్పష్టం చేశారు. విద్యాశాఖ కమిషన్ ద్వారా అనేక సమస్యలను పరిష్కరిస్తున్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పీఆర్సీ సమస్యను పరిష్కరించామని చెప్పారు. ఇటీవల ఇందిరాపార్క్ వద్ద ఉపాధ్యాయులు ధర్నా చేయడం తనకు చాలా బాధ కలిగించిందన్నారు. కార్యక్రమానికి ముందు కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సీఎం పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫొటో దిగారు.

# కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధిగా తన బాధ్యతలు నిర్వర్తించని వ్యక్తి ఆ పదవిలో కొనసాగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయమై ఈ నెల 6న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద 'మహా ధర్నా' నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ధర్నాకు సంబంధించిన సన్నాహక సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రానికి వందేళ్ల నష్టం వాటిల్లిందని విమర్శించారు. "వెయ్యి రోజులుగా ఎమ్మెల్యేగా వేతనం తీసుకుంటున్న కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని, కనీసం తన నియోజకవర్గ ప్రజలకు కూడా అందుబాటులో ఉండటం లేదు. ప్రతిపక్ష నేతగా ఆయన పూర్తిగా విఫలమయ్యారు" అని ఆరోపించారు. కేసీఆర్ వైఖరిని ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికే ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఇదే వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామని ఆయన తెలిపారు. ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

# సమస్యలు గాలికొదిలేసి దేనికి ఈ సంబరాలు?

కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన వేడుకలను జరుపుకోవడంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ముఖం పెట్టుకుని సంబరాలు చేసుకుంటోందని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల తీరు 'ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే' అన్న చందంగా తయారైందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాగిస్తున్న పరిపాలనా విధానాన్ని, ఆయన పనితీరును ప్రజలు తీవ్రంగా అసహ్యించుకుంటున్నారని మండిపడ్డారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కుంభకోణాలమయంగా మారిపోయిందని హరీశ్ రావు ఆరోపించారు. హామీలు నెరవేర్చడంలో విఫలమైన రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని తాము డిమాండ్ చేస్తుంటే, బాధ్యతారాహిత్యంగా కేసీఆర్ రాజీనామా చేయాలనడం విడ్డూరంగా ఉందన్నారు. రాజీనామా చేయాల్సింది కేసీఆర్ కాదని, ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డేనని తేల్చిచెప్పారు. విద్యార్థులు, నిరుద్యోగుల ఆవేదన, జీఓ 97 రద్దు, రైతాంగానికి నమ్మకమైన ఉచిత విద్యుత్ సరఫరా వంటి కీలక ప్రజా సమస్యలే ఎజెండాగా రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ గళమెత్తుతుందని తెలిపారు. సభలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టేందుకు అధినేత కేసీఆర్ బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో పూర్తి దిశానిర్దేశం చేస్తారని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# గ్లోబల్ లీడర్లలో మోదీ అత్యంత స్ఫూర్తిదాయకం



ప్రపంచ రాజకీయాల్లో తీవ్ర అస్థిరత, భౌగోళిక ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత తరుణంలో భారత ప్రధాని మోదీ అనుసరిస్తున్న దౌత్య విధానాలు, నాయకత్వ పటిమపై బెల్జియం ప్రధాని బార్ట్ డె వెవర్ ప్రశంసలు కురిపించారు. ప్రపంచంలోని అత్యంత స్ఫూర్తిదాయకమైన, తెలివైన నేతల్లో మోదీ అగ్రగామి అని అభివర్ణించిన ఆయన... మోదీతో భేటీ కావడం తనకు లభించిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచంలోని పలువురు అగ్రనేతల ప్రసంగాలు విన్నప్పుడు ఆందోళన, అభద్రతా భావం కలుగుతాయని... కానీ ప్రధాని మోదీ మాట్లాడితే ఆయన చెప్పిన దార్శనికతను అనుసరించాలనే నమ్మకం, స్ఫూర్తి కలుగుతాయని వ్యాఖ్యానించారు. విశ్వవేదికపై భారత్ పాత్ర అత్యంత కీలకంగా మారిందని కొనియాడిన బెల్జియం ప్రధాని... ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను బెల్జియం ఒక విశ్వసనీయ భాగస్వామిగా చూస్తోందని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య దౌత్య, ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఇదే సమయంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలు, టారిఫ్‌లపై ఆయన పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఏ క్షణాన ఏ నిర్ణయం తీసుకుంటారో తెలియని అస్థిరత వల్ల ప్రపంచ వాణిజ్యమే ప్రమాదంలో పడుతుందని... స్వేచ్ఛా వాణిజ్యం, బలమైన ద్వైపాక్షిక భాగస్వామ్యాల ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

# సీఎం రేవంత్ ను దూషించలేదు.. అప్పుడు అన్నది ఒకట్రెండు విషయాల్లోనే



కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై అవకాశం దొరికినప్పుడల్లా విమర్శనాస్త్రాలు సంధించే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒక్కసారిగా యు-టర్న్ తీసుకున్నారు. తాను రేవంత్ రెడ్డిని ఎప్పుడూ దూషించలేదని, కేవలం ఒకట్రెండు అంశాల్లో మాత్రమే అభిప్రాయ భేదాలు వచ్చాయని క్లారిటీ ఇచ్చారు. రేవంత్‌తో తనకు ఎలాంటి వ్యక్తిగత వైరం లేదని స్పష్టం చేసిన ఆయన, సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్, డిప్యూటీ సీఎం నియోజకవర్గం మధిర స్థాయిలోనే తన మునుగోడు నియోజకవర్గానికి కూడా రూ. 2 వేల కోట్ల నిధులు వచ్చాయని ప్రశంసల జల్లు కురిపించారు. త్వరలో జరగబోయే సీఎం బహిరంగ సభకు వేలాది మంది కార్యకర్తలతో తరలివెళతానని చెప్పారు.

## ఈ నెలాఖరుకు సిరిసిల్లకు వస్తా.. అక్కడే తేల్చుకుందాం

సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెలాఖరులోగా తాను సిరిసిల్లకు వస్తానని, అక్కడే ప్రతిపక్షాల సంగతి ఏంటో తేల్చుకుంటామని హెచ్చరించారు. ఆ తర్వాత సిద్ధిపేటపై కూడా దండయాత్ర చేస్తామని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి తట్టుకోలేకనే ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే నకిరేకల్ నియోజకవర్గంలో 200 పడకల ఆసుపత్రి, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ నిర్మించి ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కలను నిజం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ బహిరంగ సభకు స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి ఎంపీ చామాకూర కిరణ్ కుమార్ రెడ్డితో పాటు భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు హాజరయ్యారు.

# కొండా సురేఖ స్థానంలో ఎవరు?

కొండా సురేఖను మంత్రి వర్గం నుంచి తప్పించిన నేపథ్యంలో తెలంగాణ కేబినెట్ విస్తరణపై జోరుగా చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇవాళ మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడిన ఆయన.. ప్రస్తుతం కేబినెట్ విస్తరణపై ఎలాంటి చర్చ జరగలేదని స్పష్టం చేశారు. ఇటీవల తాను ఢిల్లీ వెళ్లినప్పుడు మంత్రివర్గ విస్తరణ అంశం ప్రస్తావనకు రాలేదన్నారు. కొండా సురేఖ, చిన్నారెడ్డికి సంబంధించిన అంశాలపైనే అధిష్ఠానంతో చర్చ జరిగిందని తెలిపారు. కొండా సురేఖను మంత్రి వర్గం నుంచి తప్పించడం పూర్తిగా ఏఐసీసీ నిర్ణయమని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. ఆమెపై చర్యలు తీసుకోకుండా ఆపేందుకు ప్రయత్నించినా.. ఏఐసీసీ ఈ విషయంలో సీరియస్‌గా ఉండటంతో నిర్ణయం జరిగిపోయిందన్నారు.

### ఇప్పట్లో విస్తరణ లేనట్లే!

ప్రస్తుతం కేబినెట్ విస్తరణకు సంబంధించి హైకమాండ్ నుంచి తమకు ఎలాంటి సమాచారం లేదని పీసీసీ చీఫ్ తెలిపారు. రాష్ట్రంలో మంత్రివర్గాన్ని ఎప్పుడు విస్తరించాలనేది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయిస్తారని స్పష్టం చేశారు. తనకు మంత్రి పదవి దక్కుతుందంటూ జరుగుతున్న ప్రచారంపైనా మహేశ్‌కుమార్ గౌడ్ స్పందించారు. ఈ వార్తలపై తనకు ఎలాంటి సమాచారం లేదని తేల్చిచెప్పారు. దీంతో కొండా సురేఖ స్థానంలో ఎవరికి అవకాశం దక్కుతుందన్న చర్చకు ఇప్పటికైతే స్పష్టత రాలేదు.

# కేటీఆర్‌కు తృటిలో తప్పిన ప్రమాదం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తృటిలో రోడ్డు ప్రమాదం నుంచి బయటపడ్డారు. కరీంనగర్‌కు వెళుతుండగా శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆయన ప్రయాణిస్తున్న కారు పాక్షికంగా దెబ్బతిన్నప్పటికీ, కేటీఆర్‌కు ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కరీంనగర్‌లో నిర్వహించ తలపెట్టిన విద్యార్థి, యువజన సదస్సులో పాల్గొనేందుకు కేటీఆర్ శనివారం బయలుదేరారు. మార్గమధ్యలో అలుగునూరు వద్ద ఆగగా, పార్టీ కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అక్కడ కార్యక్రమం ముగించుకుని ప్రయాణం తిరిగి ప్రారంభమైన వెంటనే, కారుకు సమాంతరంగా వెళుతున్న ఒక లారీ వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు వెనుక భాగంలోని డోర్ తీవ్రంగా దెబ్బతింది. ప్రమాద సమయంలో కేటీఆర్ కారులోనే ఉన్నప్పటికీ, ఆయన సురక్షితంగా బయటపడటంతో పార్టీ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నాయి. కేటీఆర్ ప్రయాణాల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ఇదే మొదటిసారి కాదు. ఈ ఏడాది జులైలో జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ వద్ద ఆయన కాన్వాయ్‌లోని రెండు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఆ ప్రమాదంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు గాయాలయ్యాయి.

# కేసీఆర్ కు పట్టిన గతే రేవంత్‌కూ పడుతుంది



సామాన్యుల ఆస్తులు, రైతుల పొలాలను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం భూదందా సాగిస్తోందని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు విమర్శించారు. 22ఏ నిషిద్ధ జాబితా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల సొంత భూములను లాక్కునేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నాయకత్వంలో ఈరోజు జరిగిన మహాధర్నాకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల భూములపై పడ్డ ఏ పాలకుడు చరిత్రలో బాగుపడలేదని హెచ్చరించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం 'ధరణి'తో ప్రజలను పీడించి ఏ విధంగా అధికారానికి దూరమైందో... ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే బాటలో పయనిస్తూ తన గోతిని తానే తవ్వుకుంటున్నారని మండిపడ్డారు. హైడ్రా, క్యూర్, 22ఏ వంటి నిర్ణయాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, 30 శాతం కమీషన్ల కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో బీఆర్ఎస్ కంటే దారుణమైన పరాభవం తప్పదని స్పష్టం చేశారు. వెంటనే 22ఏ కింద చేర్చిన బాధితుల భూములపై రివ్యూ జరిపి, ఆ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ రాజీలేని పోరాటం చేస్తుందని తేల్చిచెప్పారు.

# మెట్‌పల్లిలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో ధర్నా

**-ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎమ్మెల్యే డిమాండ్**

**జగిత్యాల, సెప్టెంబర్ 5 (తెలంగాణ పత్రిక):**
విద్యార్థులు యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మెట్‌పల్లిలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎన్నికల సమయంలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగ నియామకాలు చేపడతామని విద్యార్థులకు స్కూటీలు అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించిందని ఎమ్మెల్యే విమర్శించారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు విద్యా వ్యవస్థకు నష్టం కలిగించే +టా 97ను వెంటనే రద్దు చేయాలని



డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మొండి వైఖరిని వీడి విద్యార్థులకు అనుకూల నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుండగావిద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో అందడం లేదని



అన్నారు. వెంటనే జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగ నియామకాలు చేపట్టాలని విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని +టా 97ను రద్దు చేయాలని ఎమ్మెల్యే డా. సంజయ్ గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో బీఆర్ఎస్ నాయకులు యువత విద్యార్థులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్రివేణి పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 5**



లక్ష్మీదేవి పెల్లి మండలం త్రివేణి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత మాజీ రాష్ట్రపతి, గొప్ప తత్వవేత్త ఆదర్శ ఉపాధ్యాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ జి. జగదీష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జి. జగదీష్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు. ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా విద్యార్థుల్లో మంచి విలువలు, క్రమశిక్షణ, బాధ్యత వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించాలని తెలిపారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులను గౌరవిస్తూ వారి మార్గదర్శకత్వంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని సందేశం ఇచ్చారు. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారి సేవలను అభినందించారు. ఉపాధ్యాయుల కోసం ప్రత్యేకంగా వివిధ క్రీడా పోటీలు నిర్వహించగా, ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.ఓ






మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, సూర్యనారాయణ మూర్తి, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్యతో పాటు ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు



**-ముఖ్య అతిథిగా హాజరైన మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం రాష్ట్ర అధికార ప్రతినిధి ఉమేష్ రావు జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్**
**-ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి.. మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం**
**-క్రమశిక్షణతో పనిచేసే కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమైన నాయకులు.. రాష్ట్ర అధికార ప్రతినిధి ఉమేష్ రావు**
**-మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే.. జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 5**
రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని మండల కేంద్రంలో శనివారం రోజున మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కటకం మృత్యుంజయం, రాష్ట్ర అధికార ప్రతినిధి ఉమేష్ రావు జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ తో కలిసి



కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ 2029లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని అన్నారు గత దొరల తొమ్మిదేళ్ల పాలనపై ప్రజలు విసుగు చెంది కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు, చెబుతున్న మాటల్లో వాస్తవం లేదని విమర్శించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి ఉమేష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణతో వ్యవహరించాలని అన్నారు. పార్టీలో క్రమశిక్షణ కలిగిన వారే భవిష్యత్తులో మంచి నాయకులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలు,



ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల కమిటీ సభ్యులను నాయకులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ సభ్యులు బాధ్యతగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి కృషి చేయాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల బాలలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు మల్యాల రాజ్వీర్, జిల్లా కార్యదర్శి వార్డు మెంబర్ అక్కపెల్లి లత, బాలయ్య, ఉపాధ్యక్షులు జోగు సురేష్, ప్రధాన కార్యదర్శి బంగ్ల రాజుగౌడ్, తజుద్దీన్, యేళ్ళ బాలకృష్ణ టేకుమల్ల ప్రవీణ్, శనివారం నరేష్ వర్మ యేట రేణుక రాజుగౌడ్, శ్రీజ, రాజు రెడ్డి, రాజ మల్లయ్య, మోత లత, సోషల్ మీడియా ప్రతినిధి గౌరీశంకర్, దేశెట్టి రాజ శేఖర్ ఎర్ర నరసయ్య లక్ష్మీనారాయణ తో పాటు మండలంలోని వివిధ హోదాల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కోటగిరిలో ప్రాథమిక పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకలు



**-కృష్ణమోహన్ కు అపూర్వ సత్కారం**
**-గురుభక్తి చాటుకున్న పూర్వ విద్యార్థులు**
**-ఉపాధ్యాయునికి పాదాభివందనం ఘన సన్మానం**

**కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 5.**
పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన కృష్ణమోహన్‌కు పూర్వ విద్యార్థుల శుభాకాంక్షలు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోటగిరి మండల కేంద్రంలోని (రచ్చగల్లి) ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కే.కృష్ణమోహన్‌కు పూర్వ విద్యార్థులు శనివారం ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా గురుభక్తిని చాటుకుంటూ ఆయనకు పాదాభివందనం చేసి,శాలువాతో సత్కరించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల కాలంలో పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా కూడా పూర్వ విద్యార్థులు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ....ఉపాధ్యాయ దినోత్సవ వేళ మా గురువుగారిని సత్కరించుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నాం. ఉపాధ్యాయ వృత్తిలో మా గురువు సేవలు మరువలేనివని. పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితుల కావడం మాకెంతో గర్వకారణమని అన్నారు.భవిష్యత్తులో మా గురువు కే.కృష్ణమోహన్ మంచి పదవులు చేపట్టి మరింత ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ ఉపాధ్యాయ వృత్తికి వన్నె తేవాలని మనసారా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పత్తి.సతీష్, ఏముల.నవీన్,ఆలపాటి హరికృష్ణ, నీరడి. భూమయ్యకప్ప. సాయిలు,వై. అనిల్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ కులకర్ణి, సీనియర్ నాయకురాలు శ్యామల కులకర్ణి,సీనియర్ నాయకులు మార్కెల్లి ప్రకాష్ పటేల్,పిఆర్టియు కోటగిరి మండల ప్రధాన కార్యదర్శి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు డీ.ఉదయ చందర్,ఉపాధ్యాయ బృందం,పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ లోకమత పోచమ్మ తల్లి 64 వ వార్షికోత్సవ కరపత్రం ఆవిష్కరణ

**-సెప్టెంబర్ 8 నుంచి 11 వరకు ఉత్సవాలు భక్తులకు ఆలయ కమిటీ ఆహ్వానం**



**జగిత్యాల, సెప్టెంబర్ 5 (తెలంగాణ పత్రిక):**
శ్రీ లోకమాత పోచమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించనున్న 64వ వార్షికోత్సవ ఉత్సవాల కరపత్రాన్ని జగిత్యాల ఆర్డీవో పులి మధుసూదన్ ప్రత్యేక పూజల అనంతరం శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల ప్రజల నమ్మకానికి ప్రతీకగా నిలిచిన పోచమ్మ తల్లి వార్షికోత్సవాలు భక్తి శ్రద్ధలతో వైభవంగా విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలంత సుఖసంతోషాలతో ఆయురారోగ్యాల తోసిరిసంపదలతో వర్ధిల్లాలని కోరారు. ఈ పవిత్ర ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 8వ తేదీ మంగళవారం నుండి 11వ తేదీ శుక్రవారం వరకు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గాజుల రాజేందర్ నాగమల్ల మనోహర్ గాజోజి రాజగోపాల్ చారి రేపల్లె హరికృష్ణ ఆయిల్ల చంద్రప్రకాష్ కౌన్సిలర్లు ములస్తం లావణ్య మహేష్ నిమ్మల నాగరాజు ఆలయ పూజారి అంగడి మఠం చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**-విద్యార్థి విజయమే గురువుకు నిజమైన బహుమతి**

**తానూర్:05సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)**





మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమండలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధనకు కృషిచేసి ఉన్నత స్థానంలో నిలువలన్నారు.అలాగే విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ నైతిక విలువల ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వెయ్యి రోజుల పాలనలో అభివృద్ధి శూన్యం

**-హామీల అమలు లో కాంగ్రెస్ విఫలం**




**ముధోల్:05సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి వెయ్యి రోజులు గడిచిన పా లనలో అభివృద్ధి శూన్యం జరిగింద ని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మండల కేంద్రమైన ముధోల్ లోని గీర్వాణి డిగ్రీ కళాశాల నుండి నాయ కులు, విద్యార్థులు గాంధీ చౌక్ వర కు కాంగ్రెస్ ఇచ్చిన బాకీ కార్డులను పట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరే కంగా నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్లారు.అనంతరం పలువురు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి సర్కార్ వంద రోజుల్లో పూర్తి చేస్తామన్న పథకాలనే 1000 రోజులైనా అ మలు చేయలేకపోయిందని దుయ్య బట్టారు. వ్యవసాయ రంగాన్ని కాంగ్రెస్ తీవ్రం గా దెబ్బతీసిందని, ఉచిత విద్యుత్ సరిగా అందక, రుణమాఫీ పూర్తికాక, రైతు భరోసా, రైతు బీమా, యూరియా కొరతతో రైతులు దిక్కుతో చని స్థితిలో పడ్డా రని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా ర్థులకు 12 కోట్లకు ఫీజు రియంబ ర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. నిరుద్యోగ భృతి 4వేల ఊసే లేదన్నారు. విద్యా ర్థులకు ఎలక్ట్రిక్ స్కూటీలను ఇస్తా మని చెప్పి మోసం చేసిందన్నారు. సంక్షేమ పథకాలను అమలలో పూ ర్తిగా విఫలమై కాలయాపన చేస్తు న్నారనిపేర్కొన్నారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యులు రమాదేవి, కొమ్రే వార్ కిరణ్ కుమార్, మాజీ జడ్పీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, విలాస్ గాదే వార్, సుకేంట పోశెట్టి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఐ బాబులాల్‌ను కలిసిన తెలంగాణ ఉద్యమకారులు



ఆత్మకూర్, సెప్టెంబర్ 5: (తెలంగాణ పత్రిక):
ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌లో నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన జి. బాబులాల్‌ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆత్మకూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించారు. 2001 నుంచి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వివిధ గ్రామాల ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీఐకి అభినందనలు తెలిపారు. ఉద్యమకారులకు అండగా నిలవాలని కోరారు. స్పందించిన సీఐ బాబులాల్ ఉద్యమకారులకు ఎల్లప్పుడూ సహకరిస్తానని, శాంతిభద్రతలకు కట్టుబడి ఉండాలని సూచించారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకుంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుసడ్ల సదానందం, మండల అధ్యక్షుడు ఎండి బాబు మియా, ప్రధాన కార్యదర్శి దొంకదువ్వ రాజన్న, వివిధ గ్రామాల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ మార్కెట్ డైరెక్టర్లు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు సన్మానం

తానూర్:05సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)





మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి ఎంఈఓ నరేందర్ ప్రశంసాపత్రం మెమెంటో అందజేశారు. ఎంపీడీవో శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో భోసి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్,కోలూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మల్లన్న,ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పి ఆర్ టి యు మండల అధ్యక్షులు సుధాకర్, ప్రధాన కార్యదర్శి మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖానతో ప్రజలకు మెరుగైన వైద్యం ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రాధాన్యం

-గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల, సెప్టెంబర్ 5 (తెలంగాణ పత్రిక):
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామంలో 25 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖానను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ కాలనిలో 10 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్ల పనులను ప్రారంభించడానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సుజాత సర్పంచ్ నల్ల కవితస్వామి ఉప సర్పంచ్ సత్తిరెడ్డి ఎంపిడిఓ రమాదేవి తహసీల్దార్ హకీమ్ ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి ఏఎంసి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి డిప్యూటీ వైద్యాధికారి శ్రీనివాస్ డిఈ మిలింద్ తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర వ్యవసాయంతో అధిక ప్రయోజనాలు

-డీఆర్డీవో విజయలక్ష్మి

ముధోల్:05సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)
రైతులు సమక వ్యవసాయంతో ఆదిక ప్రయోజనాలు పొందవచ్చునని డిఆర్డిఓ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రైతు వేదికను ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. విబీజి రామ్ జీ, సర్ప్ ద్వారా ఫారం ఫండ్స్, ఇంకుడు గుంతల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేయడం జరుగుతుందన్నారు. భూగర్భ జలాల్లో తేమ శాతం, సంరక్షణ నీటి లభ్యత పెరుగుతోందన్నారు. ఫారం ఫండ్ ద్వారా చేపల పెంపకం, పంటలకు



డ్రిప్ ఇరిగేషన్ వంటి కార్యకలాపాల ద్వారా వ్యవసాయంలో ఉత్పాదికతతో రైతులు ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. దీంతో రైతుల పండ్ల తోటను సందర్శించి పశు పోషణ కూరగాయల సాగు ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ తో ఆదాయ లాభాలు



పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లవ కుమార్, ఏపీఎం గురు చరణ్ , ఏపీవో శిరీష రెడ్డి, సర్పంచ్ షబానా ఏజాజోద్దీన్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు

# వైభవంగా ముగిసిన ఓం నమశ్శివాయ నిరంతర సప్త భజన

పాపన్నపేట, సెప్టెంబర్ 05:(తెలంగాణ పత్రిక)
మండల పరిధిలోని కుర్తివాడ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసం ఆఖరి వారంలో గ్రామ పెద్దలు,యువకులు, భక్తజన మండలి సభ్యుల,ఆధ్వర్యంలో నిర్వహించే ఓం నమశ్శివాయ నిరంతర తాళ సప్తఃభజన, కార్యక్రమం శనివారం ఘనంగా ముగిసింది ఆదివారం ప్రారంభమై ఎంతో భక్తి శ్రద్దలతో 24 గంటలు నిర్విఘ్నంగా ఏడు రోజులపాటు కొనసాగింది చివరి రోజైన శనివారం ముగింపు దైవ కార్యానికి భక్తులు స్వామివారికి జలకడవలు సమర్పించి ప్రసన్నాంజనేయ స్వామికి పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు ఆలయ అర్చకులు రమేష్ శర్మ, బసవలింగప్ప, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన



అనంతరం శివ నామ స్మరణ విరమించారు అర్చకులు భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు భారీగా తరలి రావడంతో ఆలయ ప్రాంగణం ఓం నమశివాయ అనే శివ నామస్మరణతో మారుమోగింది. హైదరాబాద్ ఎల్బీనగర్ కు చెందిన మున్నూరు వెంకటేశం,శ్రీ వాణి దంపతులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి దాతలుగా వ్యవహరించారు.ఈ సందర్భంగా,ఆలయ అర్చకులు మాట్లాడుతూ, శ్రావణ మాసంలో శివనామ స్మరణ చేసే భక్తులకు దైవ అనుగ్రహంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. శివ నామంతో సకల పాపాలు తొలగిపోయి, సకల శుభాలు కలుగుతాయని, ఆయురారోగ్యాలు వృద్ధి చెందుతాయని సూచించారు. భక్తితో చేసే నామస్మరణకు మించిన యజ్ఞం,యాగం మరొకటి లేదని తెలిపారు.ఏడు రోజుల కార్యక్రన్నీ విజయవంతం చేసిన భక్తులకు గ్రామ పెద్దలకు, మరియు సహకరించిన దాతలకు, భజన మండలి మండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో,, గ్రామ పెద్దలు, యువకులు, వివిధ గ్రామాల భక్తులు, భజన మండలి సభ్యులు, పాల్గొన్నారు

# క్రమశిక్షణ, సమన్వయం, సమయపాలన

-శారీరక దారుఢ్యం తోనే సమర్థవంతమైన పోలీసింగ్
-హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్‌పై అవగాహన
-ఫిట్‌నెస్,ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి
-అంకితభావంతో విధులు నిర్వహించాలి.
-పరేడ్ ను పరిశీలించిన డీఎస్పీ ప్రసన్నకుమార్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 05 సెప్టెంబర్
పోలీసు శాఖలో క్రమశిక్షణ, సమన్వయం, సమయపాలనకు పరేడ్ ఎంతో కీలకమని మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వారపు పరేడ్‌లో ఆయన పాల్గొని గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సిబ్బంది పరేడ్‌ను పరిశీలించారు. పోలీసులు విధి నిర్వహణలో నిరంతరం అప్రమత్తంగా ఉండటంతో పాటు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని డీఎస్పీ సూచించారు. పరేడ్, వ్యాయామంతో



సిబ్బందిలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సమన్వయ భావన పెంపొందుతాయని తెలిపారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సమర్థవంతంగా ఎదుర్కొనేలా సిబ్బంది ఎల్లప్పుడూ సన్నద్ధంగా ఉండాలన్నారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రజలతో మర్యాదగా మెలుగుతూ వారి సమస్యలను తెలుసుకుని చట్టపరిధిలో పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. సిబ్బంది ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిరోజూ వ్యాయామం, పరేడ్‌లో చురుగ్గా పాల్గొనాలని అన్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాల



మేరకు టాటా ఏఐజీ, ఏఐఏ సంస్థలకు సంబంధించిన హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ పథకాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. బీమా పథకాల ప్రయోజనాలు, సిబ్బంది కుటుంబాలకు అందే భద్రత తదితర అంశాలను ్ఘు అధికారులు వివరించారు. అనంతరం సిబ్బంది కవాతు, డ్రిల్, యూనిఫాం, టర్న్‌అవుట్, క్రమశిక్షణను డీఎస్పీ పరిశీలించారు. విధుల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌ఐలు శైలేందర్, రామకృష్ణ, ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కార్పోరేట్ ఏరియా డబల్యూపిఎస్ & జిఏ ఆధ్వర్యంలో డిపార్ట్మెంటల్ క్రీడలు ప్రారంభం




భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 5
కార్పోరేట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో 2026-27 సంవత్సర వార్షిక క్రీడలను శనివారం నాడు కొత్తగూడెం సిఈఆర్ క్లబ్ నందు నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిఎం (పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ - సెక్యూరిటీ కే.అజయ్ కుమార్ హాజరయి ప్రారంభించారు. దఈ సందర్భంగా జిఎం (పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ - సెక్యూరిటీ కే.అజయ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తుందని, ఇందులో మంచి క్రీడా ప్రతిభతో స్నేహభావంతో క్రీడలలో రాణించాలని, క్రీడలు అనేవి శారీరక ధృడత్వానికి, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడే క్రీడలు కూడా ఎంతో అవసరమని ఇందుకై సింగరేణి సంస్థ ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఉద్యోగులు తమ తమ పనులను నిర్వహిస్తూనే క్రీడలలో ఆసక్తి చూపడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు అందరూ తమ ఫిట్ నెస్ ను కాపాడుకుంటూ నిరంతరం సాధన చేస్తూ పతకాలు సాధించాలనే ధృడ సంకల్పం తో కోల్ ఇండియా స్థాయి పోటీలలో పాల్గొని మన సంస్థ మరిన్ని పతకాలు సాధించేం దుకు కృషి చేయాలని తెలిపారు. ఇందులో భాగంగా మొదటి ఆటగా బాస్కెట్ బాల్ మ్యాచ్ ను హెడ్డాఫీస్ వర్సెస్ ఎస్‌డిపిసి డిపార్ట్ మెంట్ గ్రూప్ మధ్య నిర్వహించగా హెడ్ ఆఫీస్ జట్టు విజయం సాధించినది. ఈ



కార్యక్రమంలో జిఎం (పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ ఴ సెక్యూరిటీ కే.అజయ్ కుమార్, డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ బి.శివ కేశవ రావు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ఎస్. పితాంబర రావు, కార్పొరేట్ సిఎంఓఏఐ జాయింట్ సెక్రటరీ కె.కమలాకర్, డివై. పిఎం వి.అనీల్ కుమార్, డివై.పిఎం ఴ హనరరి సెక్రటరీ కే.సునీల్ కుమార్,స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎంసి. పోస్ నెట్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద రావు, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ సిహెచ్.రమేష్, బాస్కెట్ బాల్ కెప్టెన్ అరుణ్, బాస్కెట్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.



# 1000 రోజుల కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనపై పోరు

-2000 బైక్‌లతో ర్యాలీ గర్జించిన బీఆర్ఎస్ యూత్.
-బైక్ ర్యాలీ లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి. దయాకర్ రావు.

పాలకుర్తి/తొర్రూర్) తెలంగాణ పత్రిక (ప్రతినిధి పున్నం సారయ్య

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరుబాట చేయాలని వారం రోజుల కార్యక్రమానికి పిలుపునిచ్చిన బీఆర్ఎస్ అధిష్ఠానం . కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాన్ని నిరసిస్తూ 4వ రోజు తొర్రూరులో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ బి ఆర్ ఎస్ యూత్ విభాగంతో యువకులతో 2000 బైక్‌ల తో తొర్రూర్ పాలకేంద్రం నుండి అంబేద్కర్ బొమ్మ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. యువత, విద్యార్థులు, బీఆర్ఎస్ శ్రేణుల భారీ గా తరలివచ్చిన నేతలు. ముఖ్యంగా ఆరు గ్యారెంటీల అమలుతో పాటు నాలుగో వందల ఇరవై హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో వైఫల్యం చెందిన



కాంగ్రెస్ పాలనను తూర్పార పడుతూ ర్యాలీ తీసిన నాయకులు.
మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ...

మహిళలకు నెలకు 2,500 ఇస్తామన్న హామీ ఏమైంది మహిళలకు స్కూటీలు, ల్యాప్‌టాప్‌లు ఇస్తామన్న హామీలు ఏమయ్యాయి?విద్యార్థులకు ?5 లక్షల గ్యారంటీ కార్డు ఏమైంది 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ?లి యువతకు నిరుద్యోగ భృతి ఏమైందివిద్యార్థులకుస్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్ మెంట్‌లు సకాలంలో ఎందుకు అందడం లేదు? పేద విద్యార్థులకు అండగా ఉన్న ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు?ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తుందో సమాధానం చెప్పాలి అని ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు. కేసీఆర్ పాలనలో అమలైన సంక్షేమ పథకాలను గుర్తుచేస్తూ, పేదలు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, దివ్యాంగులకు గత ప్రభుత్వం అండగా నిలిచిందనితెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలు ప్రశ్నించాలి!హామీల అమలు కోసం బీఆర్ఎస్ పోరాటం మరింత ఉధృతం చేస్తుందిఅని అన్నారు.

# అంక్షాపూర్‌లో జై గౌడ్ ఉద్యమం గ్రామ కమిటీ ఏర్పాటు

నంగునూరు, సెప్టెంబర్ 5(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అంక్షాపూర్ గ్రామంలో జై గౌడ్ ఉద్యమం గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామ గౌడ సంఘం సభ్యుల సమక్షంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా బందారం ఎల్లయ్య గౌడ్, ఉపాధ్యక్షుడిగా పంజాల రవి గౌడ్, జనరల్ సెక్రటరీగా బాలగోని రాజు గౌడ్ ఎంపికయ్యారు. యూత్ అధ్యక్షుడిగా బంధారం రవి గౌడ్, యూత్ ఉపాధ్యక్షుడిగా భూమయ్య గౌడ్ నియమితులయ్యారు. జై గౌడ్ ఉద్యమం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంధపు హరి గౌడ్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. మాజీ సర్పంచ్ నెమలి సుభాష్ గౌడ్, జర్నలిస్ట్ ముస్కిర్ పరుశురాం గౌడ్ సమక్షంలో శనివారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ గౌడ సంఘం సభ్యులకు నిర్వాహకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జై గౌడ్ ఉద్యమం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంధపు హరి గౌడ్ మాట్లాడుతూ గౌడ పెద్దలను గౌరవిస్తూనే యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు పేర్కొన్నారు. యువత భాగస్వామ్యంతో గౌడుల ఐక్యతను మరింత బలోపేతం చేయాలన్నారు. గౌడుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయ అవకాశాలను పెంచేందుకు కృషి చేయాలని కోరారు. గౌడ సమాజం నుంచి ఎక్కువ మందిని చట్టసభలకు తీసుకెళ్లేందుకు మనమందరం కృషి చేయాలని చెప్పారు. హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని



పిలుపునిచ్చారు. జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గుండ్రాతి నారాయణ గౌడ్, మహారాష్ట్ర అధ్యక్షుడు సిల్వర్ నారాయణ గౌడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు చిట్టి బొమ్మ కిషోర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గన్నెబోయిన చంద్రం గౌడ్ తో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ నిర్ణయానికి మద్దతు తెలిపారు. అన్ని జిల్లాల్లో కమిటీలను పునర్వ్యవస్థీకరించనున్నట్లు తెలిపారు. ఉద్యమం కోసం కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వనున్నట్లు చెప్పారు. కొత్తవారికి కూడా అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. గౌడ పెద్దలు, యువత, మహిళలు, ఉద్యోగ సంఘాల నాయకులను ఉద్యమంలో భాగస్వాములను చేయాలని నిర్ణయించారు. ప్రచార కమిటీతో పాటు వివిధ విభాగాల కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

# నూతన ఇసుక రీచ్ లపై డీఎల్ఎస్సీ సమావేశం

-మైనింగ్, నీటి పారుదల, భూగర్భ, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ ,05, తెలంగాణ పత్రిక.

ప్రభుత్వ అభివృద్ధి పనులు, నిర్మాణాలు, వాణిజ్య నిర్మాణాల కోసం గుర్తించిన నూతన ఇసుక రీచ్ లపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమావేశం నిర్వహించారు.జిల్లాలో నూతన ఇసుక రీచ్ ల కోసం మైనింగ్ శాఖ, నీటి పారుదల, భూగర్భ, రెవెన్యూ, జిల్లా పంచాయతీ, మిషన్ భగీరథ, కాలుష్య నియంత్రణ మండలి తదితర శాఖల అధికారుల ఆధ్వర్యంలో జిల్లాలోని పలు ఇసుక రీచ్ లు పరిశీలించగా.. దానిపై జిల్లా సమీకృత కార్యాలయాల



సముదాయంలో శనివారం డిస్ట్రిక్ట్ లెవెల్ శాండ్ కమిటీ (డీఎల్ఎస్సీ) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి పనులు, నిర్మాణాలు, వాణిజ్య నిర్మాణాల కోసం నూతన ఇసుక రీచ్ ల ఏర్పాటుపై చర్చించామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో టీజీఎండీసీ పీఓ శ్రీనివాస్, మైనింగ్ శాఖ ఏడీ క్రాంతి కుమార్, టీజీ, నీటి పారుదల శాఖ అధికారులు ప్రశాంత్, కిషోర్ కుమార్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, తహసీల్దార్లు మహేష్, మురళి, భూగర్భ జల శాఖ, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# గురువు ఎలా ఉండాలి?ఉత్తమ గురువుఅనిఎవ రిని పిలుస్తారు

-ఉపాధ్యాయులు లక్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 5

గురువు గొప్పతనం మహాభారతం అరణ్యపర్వం లోని యక్ష ప్రశ్నల ఇతివృత్తంలోని అంశం యక్షుడు మనిషి ఎలా అవుతాడు అని ధర్మరాజును ప్రశ్నిస్తాడు అప్పుడు ధర్మరాజు అధ్యాయనం వల్ల గురువు ద్వారా అని బదులిస్తాడు గురువుకున్న శక్తి అంతటి గొప్పది అధర్వణ వేద సంప్రదాయం ప్రకారం చదువు ప్రారంభించే ముందు శిష్యులు మొదటగా ఇష్టదేవత ప్రార్థన చేస్తాడు ఆ తర్వాత స్వస్తినో బృహస్పతిర్ధదాదు అని గురువును స్మరిస్తాడు గురువు ఎలా ఉండాలంటే ఒక గురువు ఎలా ఉండాలో భారతీయ సనాతన ధర్మం స్పష్టంగా సూచించింది గురువుకు ఉండవలసిన లక్షణాలు గురువు గొప్పతనం గురించి స్కంద పురాణంలో వివరించారు ఈ పురాణంలోని ఉమామహేశ్వర సంవాదం గురుగీతగా ప్రసిద్ధి పొందింది ఇందులో గురువు అని ఎవరిని పిలవాలి ఆయన అవసరమేమిటి శిష్యుడు



ఎలా ఉండాలి తదితర ఎన్నో విషయాల్ని పరమేశ్వరుడు పార్వతి దేవికి స్వయంగా వివరిస్తాడు గురువు శాంతంగా ఉండాలి మంచివేషం డ్రెస్సింగ్ ధరించాలి సదాచారం ప్రవర్తన పాటించాలి మంచి బుద్ధిమం త్రతంత్రాల పాఠ్యాంశాలుగాచెప్పు కోవచ్చు పై చక్కని అభినవేశం ఉండాలి నిగ్రహ అనుగ్రహ సామర్థ్యాలు కలిగి ఉండాలి ఈలక్షణాలన్నీ గురువుకు ఉండాలని పరమేశ్వరుడు చెప్తాడు ప్రస్తుత సమాజానికి కావాల్సిన గురువు ఇలాంటి వాడే చాణక్యుడు చేతిలో రూపొదిద్దుకున్న శిల్పం చంద్రగుప్త మౌర్యుడు సమర్థ రామదాసు తయారు చేసిన వీర ఖడ్గం శివాజీరామకృష్ణ పరమాంసంధి ంచిన ఆధ్యాత్మిక శిఖరం వివేకానందుడు భారతీయ గురుశిష్యశక్తికి వీళ్ళు ఉదాహరణలు మాత్రమే ఆది దేవుడితో మొదలైన గురుపరంపర్య వేద వ్యాసుడితో సుసంపన్న మైంది భారతీయ సంస్కృతిలో నేటికీ అది కొనసాగుతూనే ఉంది సనాతన ధర్మాన్ని పరంపరంగా పరిరక్షిస్తున్న ఆ గురుదేవులను స్మరించుకుంటూ నేటి పిల్లలను పావన నవజీవన బృందావన నిర్మాతలుగా రాబోవుతరం దూతలుగా తీర్చిదిద్దడానికి ఘనమైన అడుగులువేయాలని కోరుకుంటూ గురువుల అందరికీ వందనం అభినందనం

# వెంకటేశ్వర స్వామి అంగరంగ వైభవంగా శ్రావణ మాస వేడుకలు

-కరెన్సీ నోట్లతో అలంకరించిన ప్రధాన అర్చకులు.
-ఆరుట్ల శ్రీకాంతాచార్యులు.





పాలకుర్తి/తొర్రూర్ (తెలంగాణ పత్రిక)! ప్రతినిధి పున్నం సారయ్య

భక్తుల కోర్కెలు తీర్చే కలియుగ దైవం భక్తుల ఇలవేల్పు తొర్రూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో,శ్రావణమాసం ఆఖరి శనివారం ఉత్సవాలను దేవాలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల శ్రీకాంతాచార్యులు, శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులకు కనువిందు కలిగేటట్లు కరెన్సీ నోట్లతో అలంకరించి భక్తుల అన్ని కష్టాలు తీర్చి అందరిని సౌభాగ్యవంతులుగా చేసే విధంగా శనివారం నాటి భక్తులకు ఆ వెంకటేశ్వర్లు దివ్యదర్శనం,కలిగించినారు. భక్తుల ఆనందోత్సవాలకు అవధులు లేని విధంగా భక్తుల గోత్రనామాలతో పూజలు జరిపించి ఆ దైవ కటాక్షంఅందరిపై,కలియటట్లు చూడాలనిఆ,దేవదేవుని ప్రార్థించినారు.

# అశ్వారావుపేటకు రేపు మంత్రి తుమ్మల

-పామాయిల్ రైతులకు మొక్కల పంపిణీ.. ఫ్యాక్టరీ నిర్మాణ స్థల పరిశీలన




తెలంగాణ పత్రిక అశ్వారావుపేట సెప్టెంబరు 5

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రేపు ఆదివారం అశ్వారావుపేటలో పర్యటించనున్నారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే పర్యటనలో భాగంగా స్థానిక శాసనసభ్యుడు జారే ఆదినారాయణతో కలిసి పామాయిల్ డివిజన్ కార్యాలయంలో పామాయిల్ రైతులకు మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన పామాయిల్ రైతుల సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. పామాయిల్ సాగు విస్తరణ, రైతులకు అందుతున్న ప్రోత్సాహకాలు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన చర్యలపై మంత్రి మాట్లాడనున్నట్లు సమాచారం. రైతుల సమావేశం అనంతరం ఆయిల్‌ఫెడ్ అధికారులతో కలిసి పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించనున్నారు. ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించిన ఏర్పాట్లు, స్థల పరిస్థితులు, ఇతర అంశాలను అధికారులను అడిగి తెలుసుకోనున్నారు. మంత్రి పర్యటన నేపథ్యంలో అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి మంత్రి పర్యటించనుండటంతో పామాయిల్ రైతుల్లో ఆసక్తి నెలకొంది.

## శ్రీ అక్షర పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం



ముధోల్:05సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని శ్రీ అక్షర పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా పాఠ శాల డైరెక్టర్ సుభాష్ మాజీ రాష్ట్రపతి,సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దీంతో ఆయన మా ట్లాడుతూ గురువు అంటే చీకటి నుంచి వెలుగులోకి మన జీవనాన్ని ప్రకాశింపజేసి విద్యా బుద్ధులు నేర్పే ఏకైక వ్యక్తి గురువే అని అన్నారు. అలాంటి గుణా లు కలిగినటువంటి సర్వగుణ సంపన్నుడు మన సర్వేప ల్లి రాధాకృష్ణనన్ అని కొనియాడారు. అనంతరం విద్యార్థులు తమకు పాఠాలు నేర్పే గురువు ల గురించి అభిప్రాయాలను వ్యక్తం చేసి ఉపా ధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించి మెమొంటోలను అంద జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సాయికుమార్, ఉపాధ్యాయులు మధు షిండే ,సంతోష్, మహేందర్, పాల్గొన్నారు.

## ఘనంగా గోకులాష్టమి వేడుకలు

-శ్రీకృష్ణ మందిరంలో భక్తిశ్రద్ధలతో దహీహండి కార్యక్రమం:



తానూర్:04సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



మండలంలోని జౌలా(కె) గ్రామంలో శనివారం శ్రీకృష్ణ మందిరంలోని మహంత్ శ్రీకృష్ణ రాజ్ బాబా ఆధ్వర్యంలో కృష్ణాష్ట మి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహి ంచారు. కృష్ణాష్టమి పురస్కరిం చుకొని శనివారం ఉదయం నుంచి ఆలయంలో కాకడ హారతి శ్రీకృష్ణుడు జననం డోలారోహణం కృష్ణ చరిత్ర తదితర పూజాది కార్యక్రమాలు చేపట్టారు.చిన్నారులు శ్రీకృష్ణుడిగా గోపిక వేషధారణలో పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టడానికి పలువురు యువకులు పోటీపడ్డారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ,యువకులు, చిన్నారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే రిజిస్ట్రేషన్ సేవ



రాయికల్ మండల సెప్లెంబర్ 04(తెలంగాణ పత్రిక ):

జగిత్యాల జిల్లా రాయికల్ మండల రెవెన్యూ అధికారి నాగార్జున ప్రజల వద్దకే వచ్చి రిజిస్ట్రేషన్ చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. శనివారం కుమ్మరి పెల్లి గ్రామానికి చెందిన రాజా మహమ్మద్ తన వ్యవసాయ భూమిని అమ్ముకొని రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకున్నారు. నడవలేని స్థితిలో ఉన్న అతనిని కుటుంబ సభ్యులు కార్యాలయానికి కారులో తీసుకొని రాగా విషయం తెలుసుకున్న తహసిల్దార్ కార్యాలయ ఆవరణలోనే అతని వద్దకు వచ్చి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేశాడు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు తహసిల్దార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూభారతి ఆపరేటర్ గొర్ల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలి



-సామాజిక విలువలు, క్రమశిక్షణ అంశాలు బోధించాలి
-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
-జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు ఐడీఓసీలో ఘనంగా సన్మానించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ -05, తెలంగాణ పత్రిక.

విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు.జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని 37 మంది ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు.ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడంతో మిగతా వారికి మార్గదర్శకంగా ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రుల తరువాత విద్యార్థులపై ప్రభావం చూపేది ఉపాద్యాయులేనని స్పష్టం చేశారు. సర్వేపల్లి రాధాకృష్ణన్, అబ్దుల్ కలాం, మహాత్మా జ్యోతి రావు పూలే దంపతుల బోధనలు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న వారికి మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. టీచర్లు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రతి విద్యార్థి మనో వికాసం, సమాజ విలువలు, కట్టుబాట్లు, క్రమశిక్షణ అంశాలపై బోధించాలని సూచించారు. విద్యార్థుల్లో పోటీతత్వం పెంచాలని, అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. ఉదయం పూట టిఫిన్ అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. విద్యకు అధిక ప్రాధాన్యం.రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఇప్పటికే 11 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేశారని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభించిందని తెలిపారు. జిల్లాలో రెండు స్కూళ్లు రానున్నాయని వెల్లడించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు ప్రారంభించామని వివరించారు.విద్యలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులకు రోల్ మోడల్ టీచర్లు..విద్యార్థులకు టీచర్లు రోల్ మోడల్ అని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. తాను టీచర్స్ డే రోజు జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తాను ఆరో తరగతిలో పద్యం, స్పీచ్ ఇవ్వడం మరిచిపోలేని అనుభూతి అని గుర్తు చేశారు. అప్పటి తమ మధ్య ప్రదేశ్ రాష్టంలోని ఖర్గోన్ జిల్లా కలెక్టర్ ను కలిసి ఆమె మాటలతో స్ఫూర్తి పొందానని వివరించారు. ప్రతి ఏడాది జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం రోజున అదే విషయం గుర్తుకు వస్తుందని తెలిపారు. ఎన్నికల సమయంలో జిల్లాలో ఉపాధ్యాయులు ఎంతో చక్కగా విధులు నిర్వర్తించి .. ప్రక్రియ సాఫీగా సాగేలా సహకారం అందించారని కొనియాడారు. పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ (పీజీఐ), విద్యాలయాల్లో విద్యార్థుల నమోదులో మెరుగైన సేవలు అందించారని గుర్తు చేశారు. జిల్లాలో పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ (పీజీఐ) ప్రక్రియను ఖమ్మం జిల్లా నుంచి టీచర్స్ వచ్చి చూశారని తెలిపారు. ప్రతి విద్యార్థిని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థి ఇష్టపడే టీచర్ బోధించే సబ్జెక్ట్ ను ఇష్టపడతారని వివరించారు. టీచర్ రోల్ మోడల్ గా తీసుకుంటారని తెలిపారు. ప్రతి టీచర్ ప్రవర్తన కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దడంలో టీచర్లు కీలకమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఎందరో ఉన్నత స్థానాలకు ఎదిగారని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందినది వీరే..జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందిన హెచ్ ఎంలు, పీడీ, పీఈటీలు, స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలు, కేజీబీవీ ఎస్ఓ, సీఆర్టీ, పీజీ సీఆర్టీలు, ఐఈ ఆర్పీలు పొందినది వీరే..చిట్నేని శ్రీకాంత్ రావు, టీ మనోహరాచారి, ఆడెపు రాజేశం, అజ్మీరా మదన్ లాల్, గుర్రం సందీప్, నర్ర శ్రీనివాసరెడ్డి, టీ మధుకర్ రెడ్డి, గంప లక్ష్మీనారాయణ, ఎం లక్ష్మయ్య, మోహమ్మద్ రహీం, సీహెచ్ రమాదేవి, ఎం కోటేశ్వర్, కొప్పు రాములు, వెంగల మహేష్, మాదాడి వెంకటరావు, కుమ్మరి మల్లేశం, సీహెచ్ మాధవి లత, ఎన్ కనకయ్య, ఈ శ్రీనివాస్, కపిల్ల నరేష్, రామగిరి స్వరాజ్యలక్ష్మి, కొత్తపల్లి మమత, యాస శ్రీలత, డీ రఘు, ఎం సుజాత, బోనగిరి రాజేందర్, ఊతం విజయకుమార్, దరిపెల్లి రాజేశం, బొల్లి రమేష్, అణువోజు రాజు, తెల్ల వకుల, మేకల పద్మ, మామిళ్ల విఠల్, కే జయలక్ష్మి, ఆర్ వసంత, బి సుధారాణి, టి గీత అవార్డులు పొందారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా విద్యాధికారి మొండయ్య, కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# గురు బ్రహ్మ గురు విష్ణు గురుదేవో మహేశ్వరా







-సమాజానికి దిక్సూచి 'ఉపాధ్యాయుడు'
-విద్యావంతుల తయారీలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది
-విద్యారంగంలో పెను మార్పులు తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి
-మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 05 సెప్టెంబర్

సమాజానికి దిక్సూచి 'ఉపాధ్యాయుడు' అని పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ,పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతూ ఉపాధ్యాయులు గురుతర భాధ్యతను నిర్వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ఉపాధ్యాయులను కొనియాడారు. శనివారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయంలో గురు పూజోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, ఏ.డి శ్రీనివాసరావు ,సీఎంఓ రాజు , ఏ ఎం ఓ సుదర్శనమూర్తి, ఏ.ఎస్.ఓ నవీన్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన, గావించి డా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు గురు పూజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ

138 గురుపూజోత్సవ వేడుకలు సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకు ంటున్నామన్నారు. తల్లిదండ్రుల తరువాత స్థానం ఉపాధ్యాయులదేనని, గురువుకు మించిన దైవం ఈ లోకంలో లేదని పేర్కొన్నారు. విద్యా బోధనలో మారుతున్న కాలానికి అనుగుణంగా మార్పులు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. తల్లిదండ్రులు జన్మనిస్తే, భవిష్యత్తును ఇచ్చేది గురువేనని పేర్కొన్నారు. పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతూ ఉపాధ్యాయులు గురుతర భాధ్యతను నిర్వహిస్తున్నారని ఆమె అన్నారు. పాఠశాలల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని, విద్యకు ప్రధమ ప్రాధాన్యతనివ్వడమేనని స్పష్టం చేశారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధికి సమాంతరంగా కృషి చేస్తున్నామని, తెలిపారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులని అన్నారు. విద్యా రంగంలో విశిష్ట సేవలందించిన ఉపాధ్యాయులను గుర్తించి, సత్కరించడం ద్వారా విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళే దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. జిల్లాలోని ప్రతిభావంతమైన ఉపాధ్యాయుల సేవలను ప్రశంసిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరచడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని అభినందించారు. ఉపాధ్యాయుల మోటివేషన్ వల్లే తాను సివిల్ సర్వీసెస్ పరీక్షకు సన్నద్ధం అయ్యానని. తన ఉన్నతికి దోహదపడిందని కాబట్టే తాను ఐ.ఏ.ఎస్ కాగలిగాను అని ఉపాధ్యాయులు కృషిని అభినందిస్తూ, ఇదే కృషితో మన జిల్లా ఉత్తమ ఫలితాలతో రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ నేతృత్వంలో విద్యా రంగం కొత్త పుంతలు తొక్కుతోందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలు ఉండగా వేలాది మంది విద్యను అభ్యసిస్తూ లబ్ధి పొందుతున్నారని అన్నారు. విద్యారంగంలో కొత్త శకం ఆవిష్కృతం అవుతుందన్నారు. నాణ్యమైన విద్యను అందిస్తూ రేపటి తరాన్ని తీర్చిదిద్దడంలో ముందంజలో ఉందని తెలిపారు. గుణాత్మక విద్యను అందిస్తూ చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వ కార్యాచరణ సత్ఫలితాలను ఇస్తున్నదన్నారు.

అంతకు ముందు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్

చిలుమల సుహాసిని రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ రాధిక భూపతి రాజు తదితరులు ప్రసంగించారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయులను కొనియాడుతూ పిల్లల భవిష్యతుకు మార్గ నిర్దేశం చేస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 52 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమ ంలో డీఈఓ రాజు, వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రాదారి నాగరాజుకు ప్రతిష్ఠాత్మక "శిక్షా రత్న అవార్డు--2026

-విద్యా రంగ సేవలకు దక్కిన అరుదైన గుర్తింపు

నంగునూరు, సెప్టెంబర్ 5(తెలంగాణ పత్రిక):

విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న రాదారి నాగరాజుకు ప్రతిష్ఠాత్మక "శిక్షారత్న అవార్డు--2026" దక్కింది. విద్యార్థుల అభ్యున్నతికి ఆయన చేస్తున్న కృషిని గుర్తించారు. బోధనలో ఆయన సేవలను ప్రశంసించారు. కెరీర్ మార్గదర్శకత్వంలో ఆయన పాత్రను గుర్తించారు. మెంటారింగ్, కోచింగ్‌లో ఆయన చేస్తున్న సేవలకు గౌరవం లభించింది. రాదారి నాగరాజు ప్రస్తుతం సిద్ధిపేట జిల్లా దుబ్బాక మండలం లచ్చపేటలోని తెలంగాణ మోడల్ స్కూలులో పీజీటీ(పౌర శాస్త్రం)గా విధులు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో కెరీర్ కోచ్‌గా విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేయడమే లక్ష్యంగా నాగరాజు పనిచేస్తున్నారు. కెరీర్ ఎంపికపై అవగాహన కల్పిస్తున్నారు. పోటీ పరీక్షలకు అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తున్నారు.వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రస్తుతం భారత ప్రభుత్వ సాస్కృతిక మంత్రిత్వశాఖ(మినిస్ట్రీ ఆఫ్ కల్చర్) ఆధ్వర్యంలోని సాంస్కృతిక వనరుల శిక్షణ కేంద్రం( సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైనింగ్ – సీసీఆర్టీ) నిర్వహించే జాగో యువ జాగో భారత్ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ గా సేవలు అందిస్తున్నారు. పాఠశాలల్లో భారతీయ కళలు, సంస్కృతి, వారసత్వం గురించి విద్యార్థులకు



అవగాహన కల్పించే కార్యక్రమాలను సీసీఆర్టీ నిర్వహిస్తుంది. జిల్లా రిసోర్స్ విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందిస్తున్నారు. సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వారికి కెరీర్ ప్రణాళికపై సూచనలు ఇస్తున్నారు. రాదారి నాగరాజు సేవలను గుర్తించి శిక్షారత్న అవార్డు--2026"కు ఎంపిక చేశారు. విద్య, సామాజిక సేవ, కెరీర్ గైడెన్స్, ఇతర ప్రతిభా రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి సూపర్ ఏఐ ఫౌండేషన్, స్టడీ9 మీడియా, హరి యూనివర్సిటీ తదితర సంస్థల సహకారంతో ప్రతిష్ఠాత్మక "శిక్షారత్న అవార్డును అందిస్తున్నారు. విద్యారంగంలో నూతన ఆలోచనలు, బోధనా సేవలు, విద్యార్థుల అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని గుర్తించి ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ అవార్డులకు అర్హులైన వారిని నిపుణుల కమిటీ పరిశీలించి ఎంపిక చేస్తుంది. నిపుణుల కమిటీ నాగరాజు సేవలను గుర్తించి శిక్షారత్న అవార్డు--2026" కు ఎంపిక చేసింది. శిక్షా రత్న అవార్డ్స్--2026 ప్రదానోత్సవం సెప్టెంబర్ 6న నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లోని హరి యూనివర్సిటీ, కన్హా శాంతి వనం వేదికగా అవార్డు ప్రదానోత్సవం జరగనుంది. అవార్డుకు ఎంపికైన సందర్భంగా నాగరాజు ఆనందం వ్యక్తం చేశారు. శిక్షారత్న- 2026 అవార్డుకు ఎంపిక కావడం ఎంతో ఆనందంగానూ, గర్వంగానూ ఉందన్నారు. ఈ గుర్తింపు తన బాధ్యతను మరింత పెంచిందని చెప్పారు. విద్యార్థుల కోసం, సమాజం కోసం మరింత అంకిత భావంతో పని చేయడానికి ఈ అవార్డు స్ఫూర్తిని ఇస్తుందని పేర్కొన్నారు. శిక్షా రత్న - 2026 అవార్డుకు ఎంపికైన రాదారి నాగరాజును ఉపాధ్యాయులు, విద్యార్థులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఉపాధ్యాయుడికి దక్కిన ఈ గౌరవం సిద్ధిపేటకు గర్వకారణమని వారు పేర్కొన్నారు.

# మహమ్మాయి దేవి ఆలయానికి హరీశ్ రావు విరాళం

-రూ.50 వేల అందజేత

-ఆలయ అభివృద్ధికి భవిష్యత్‌లో అండగా ఉంటానని హామీ

నంగునూరు, సెప్టెంబర్ 5(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మహమ్మాయి దేవి దేవాలయానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు రూ.50 వేల విరాళం అందించారు. ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరుతూ గ్రామానికి చెందిన విశ్వ బ్రాహ్మణులు



ఇటీవల హరీశ్ రావును కలిశారు. ఆలయ నిర్మాణ పనులను వివరించారు. తమ వంతుగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి స్పందించిన హరీశ్ రావు శనివారం వారిని తన క్యాంపు కార్యాలయానికి ఆహ్వానించారు. ఆలయ నిర్మాణం కోసం రూ.50 వేల విరాళాన్ని అందజేశారు. ఆలయ నిర్మాణానికి భవిష్యత్‌లోనూ అవసరమైన సహకారం అందిస్తానని హరీశ్ రావు తెలిపారు. ఆలయ అభివృద్ధికి సంపూర్ణంగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, విశ్వబ్రాహ్మణులు, గ్రామ నాయకులు హరీశ్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.ు

# పాపన్నపేట శ్రీవిద్య పాఠశాలలో ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు

పాపన్నపేట, సెప్టెంబర్ 05:(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని శ్రీ విద్యా పాఠశాలలు ఉపాధ్యాయుల దినోత్సవం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు. క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థులను



ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల ముఖ్య లక్షమని ఆయన పేర్కొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను ప్రిన్సిపల్, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల పీటీలు, నిఖిత, కృష్ణ ఉపాధ్యాయులు జ్యోతి ప్రధాన్,విలాస్, ఆర్గిల్, వసుంధర,ఇందిరా, సుజాత, వనజ, గౌతమి, స్రవంతి, అశ్విని, నిర్మల, సునీత, ప్రియాంక, విజయ, దుర్గ, లావణ్య, శీలా, అనురాధ, పల్లవి, అపూర్వ, స్నేహ, కల్పన, తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా ఉపాధ్యాయుల బోధనలే నిరంతర ప్రేరణ

-కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి

కామారెడ్డి ,సెప్టెంబర్ 5, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)



ఉపాధ్యాయుల బోధనలు తనకు నిరంతరం ప్రేరణను అందిస్తున్నాయని కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలోని కళాభారతి ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తన చిన్ననాటి విద్యాభ్యాసంలో బోధించిన ఉపాధ్యాయులను, వారు చూపిన అభిమానాన్ని ఇప్ప ఉమారాణి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రాజకీయాలు తనకు కొత్త అయినప్పటికీ, నిరంతరం ఉత్సాహంతో పనిచేస్తూ పట్టణ అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆలోచించేందుకు ఆనాటి ఉపాధ్యాయుల బోధనలు, సూచనలు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని తెలిపారు. జిల్లా నుంచి జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయుల సేవలను ఆమె కొనియాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మద్ది చంద్రకాంత్ రెడ్డి, మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యా యులు జిల్లాలో చక్కగా పనిచేస్తున్నారని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను పరిష్క రించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ ప్రతి నెల ఒకటో తేదీన ఉపాధ్యాయులకు జీతాలు అందేలా ముఖ్య మంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు ఈ సందర్భంగా జిల్లాలో ఎంపికైన ముగ్గురు గజిటెడ్ ప్రధానోపా ధ్యాయులు, ముగ్గురు ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, 27 మంది స్కూల్ అసిస్టెంట్లు, 25 మంది ఎస్‌జీటీలు, ఒక మోడల్ స్కూల్ ఉపాధ్యా యుడు, ఒక కేజీబీవీ ప్రత్యేక అధికారికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యారం గానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏసీజీఈ బలరాం, డీసీఈబీ కార్యదర్శి లింగం, విద్యాశాఖ సమన్వయకర్తలు వేణుగోపాల్, నాగవేందర్, వెంకట రమణ రావు, కృష్ణ చైతన్య, సుకన్య, సిద్ధరామిరెడ్డి, ఎంఈఓలు యూసెఫ్, విజయ్ కుమార్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

-విద్యార్థి విజయమే గురువుకు నిజమైన బహుమతి

తానూర్:05సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)





మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధనకు కృషిచేసి ఉన్నత స్థానంలో నిలువలన్నారు.అలాగే విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ నైతిక విలువల ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమ ంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యా ర్థులు పాల్గొన్నారు

# వెయ్యి రోజుల ప్రజాపాలన విజయోత్సవం సందర్భంగా నిర్మల్‌లో కాంగ్రెస్ భారీ బైక్ ర్యాలీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 05 (తెలంగాణ పత్రిక)



నిర్మల్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయక త్వంలో చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో నిర్మల్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వెయ్యి రోజుల ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ ర్యాలీకి కాంగ్రెస్ శ్రేణులు, యువకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్, నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కూచాడి శ్రీహరి రావు, ముధోల్ నియోజకవర్గ ఇన్‌చార్జి నారాయణ పటేల్ , మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూచాడి శ్రీహరి రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజా సంక్షేమం, రైతులు, మహిళలు, యువత, పేదల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. వెయ్యి రోజుల ప్రజాపాలనలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో చేపట్టిన కార్యక్రమాలను ప్రజలు బేరీజు వేసుకోవాలని శ్రీహరి రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. 2028 ఎన్నికల్లో మరోసారి కాంగ్రెస్‌దే అధికారం"కూచాడి శ్రీహరి రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్‌లతో ర్యాలీలో పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. నిర్మల్ పట్టణంలో ర్యాలీ ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

# శ్రీవిద్య పాఠశాలలో ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు



పాపన్నపేట, సెప్టెంబర్ 05:(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని శ్రీ విద్యా పాఠశాలలు ఉపాధ్యాయుల దినోత్సవం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు. క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల ముఖ్య లక్షమని ఆయన పేర్కొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను ప్రిన్సిపల్, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల పీటీలు, నిఖిత, కృష్ణ ఉపాధ్యాయులు జ్యోతి ప్రధాన్,విలాస్, ఆర్గిల్, వసుంధర,ఇందిరా, సుజాత, వనజ, గౌతమి, స్రవంతి, అశ్విని, నిర్మల, సునీత, ప్రియాంక, విజయ, దుర్గ, లావణ్య, శీలా, అనురాధ, పల్లవి, అపూర్వ, స్నేహ, కల్పన, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# జర్నలిస్టుల జేపీసీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా పురాణం సురేష్

**-ఉత్తర్వులు జారీ చేసిన చైర్మన్ తొగరి కరుణాకర్**




**జగిత్యాల,తెలంగాణ పత్రిక, సెప్టెంబర్05.**

తెలంగాణ జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా జగిత్యాల జిల్లాకు చెందిన పురాణం సురేష్ నియమితులయ్యారు. ఈ మేరకు జేఏసీ చైర్మన్ తొగరి కరుణాకర్ ప్రత్యేక సమావేశం నిర్వహించి సురేష్ నియామకానికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా పురాణం సురేష్ మాట్లాడుతూ, తెలంగాణ జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన జేఏసీ చైర్మన్ తొగరి కరుణాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని చెప్పారు. యూనియన్లు, క్లబ్బులు, అసోసియేషన్లు, అన్ని వర్గాల జర్నలిస్టులను సమన్వయం చేసుకుంటూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. అదేవిధంగా జేఏసీ ఆశయాలను సాధించే వరకు తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని, రాష్ట్ర కమిటీతో పాటు జిల్లా కమిటీలను మరింత బలోపేతం చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని పురాణం సురేష్ తెలిపారు.

## రాయికల్ మున్సిపల్ చైర్మన్ రవీందర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ రమణ



**రాయికల్ మండల సెప్లెంబర్4( తెలంగాణ పత్రిక ):**

జగిత్యాల జిల్లా రాయికల్ మున్సి పల్ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్ తల్లి లక్ష్మి అనా రోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యుల ను ఎమ్మెల్సీ ఎనుగందుల రమణ శనివారం పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట నాయకులు ఎనుగందుల కార్తీక్,పురుషోత్తం, తురగ శ్రీధర్ రెడ్డి,కొయ్యేడి మహిపాల్,బత్తిని భూమయ్య,బర్కం మల్లే ష్, అనిల్, రాకేష్ నాయక్ ,కడకుంట్ల నరేష్, మహేష్, మంజూర్, సంతోష్,గంగారెడ్డి తదితరులు ఉన్నారు.



# విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**– జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**జగిత్యాల, సెప్టెంబర్ 5 (తెలంగాణ పత్రిక):**

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యాశాఖ జగిత్యాల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార ప్రధానోత్సవం శనివారం జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత గొప్పదని అన్నారు. విద్యార్థులకు విద్యాబోధన చేయడంతో పాటు వారిలో క్రమశిక్షణ నైతిక విలువలు మంచి ఆలోచనా విధానం సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల కృషి ఎంతో ముఖ్యమన్నారు. విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహిస్తూ ఉన్నత లక్ష్యాల వైపు



నడిపించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని అన్నారు. ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను గుర్తించి పురస్కారాలతో సత్కరించడం అభినందనీయమనిఈ పురస్కారాలు మరింత ఉత్సాహంతో పని చేసేందుకు ప్రోత్సాహాన్ని అందిస్తాయని తెలిపారు. అదనపు కలెక్టర్ రాజా గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండ విద్యార్థుల్లో క్రమశిక్షణ నైతిక విలువలు బాధ్యత సామాజిక స్పృహ వంటి మంచి లక్షణాలను పెంపొందించాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహిస్తూ ఉన్నత లక్ష్యాల వైపు నడిపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక బోధనా పద్ధతులను అవలంబిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత పెంచేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయుల సేవలను గుర్తించి పురస్కారాలతో సత్కరించడం ద్వారా వారిలో మరింత స్ఫూర్తి, బాధ్యత పెరుగుతుందని పేర్కొన్నారు. పురస్కారాలు అందుకున్న ఉపాధ్యాయులు ఇతరులకు ఆదర్శంగా నిలిచి విద్యార్థుల అభ్యున్నతికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాము డిప్యూటీ సీఈఓ నరేష్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్ సంబంధిత అధికారులు విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై బీఆర్ఎస్ నిరసన

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 5**

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నాయకులు, విద్యార్థులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్. రమణ, జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగ ర్‌రావు, జిల్లా పరిషత్ తొలి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కా రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపి ంచారు. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి లు భారీగా పేరుకుపోయాయని, కళాశాల లకు ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంద న్నారు. కేసీఆర్ హయాంలో విద్య, వైద్య రంగాలకు



ప్రాధాన్యం ఇచ్చామని, గురుకులాలు, మెడికల్ కళాశాలల సంఖ్యను పెంచామని పేర్కొన్నారు. ఎన్ని కల హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించిన ఆయన,ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించే వరకు బీఆర్ ఎస్ విద్యార్థుల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. జగిత్యాల ఉద్యమాల గడ్డ అని, లక్ష్యం సాధించే వరకు పోరాడుతామని అన్నారు. ఎమ్మెల్సీ ఎల్. రమణ మాట్లాడుతూ 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులు



గడిచినా హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేసి గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ.విద్యార్థుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని ప్రభుత్వం చెబుతూ కొత్త నాటకానికి తెరలేపిందని విమర్శించారు. తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని, హామీలు నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.

# ఉకె శిరీష హత్య ఘటనలో దోషిని వెంటనే ఎన్ కౌంటర్ చేయాలి

**-ఆదివాసీ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి డిమాండ్**

**-గుడిహత్నూర్ లో భారీ కొవ్వొత్తుల ర్యాలీ**

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 05 (తెలంగాణ పత్రిక)**

తుక్కుగూడ ప్రైమ్ కేర్ హాస్పిటల్ లో నర్సుగా విధులు నిర్వహిస్తున్న ఆదివాసీ ఆడబిడ్డ ఉకె శిరీషను అత్యాచారం చేసి అత్యంత దారుణంగా, కిరాతకంగా హింసించి హత్య చేసిన దుండగుడిని వెంటనే ఎన్ కౌంటర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ సేన మరియు ఆదివాసీ మహిళా సేన ఆదిలాబాద్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం గుడిహత్నూర్ లో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జవహర్ నగర్ నుండి గుడిహత్నూర్ బస్ స్టాండ్ వరకు వందలాది మంది విద్యార్థులు, యువకులు, మహిళలు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. “ఉకె శిరీషకు న్యాయం చేయాలి,




దోషులను ఉరితీయాలి” అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి మాట్లాడుతూలి శిరీష హత్య ఆదివాసీ సమాజానికే అవమానమని, ఇది కేవలం ఒక హత్య కాదు ఆదివాసీ ఆడబిడ్డల ఆత్మగౌరవంపై దాడి అని అన్నారు. ప్రైమ్ కేర్ హాస్పిటల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఈ దారుణం జరిగిందని ఆరోపించారు. ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన అంశాలు: నిందితుడు హాసం ను వెంటనే ఎన్ కౌంటర్ చేయాలి. ప్రైమ్ కేర్ హాస్పిటల్ యాజమాన్యంపై ఎస్సీ అండ్ ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలి. హాస్పిటల్ లైసెన్స్ రద్దు చేసి వెంటనే సీజ్ చేయాలి. బాధిత కుటుంబానికి కోటి రూపాయల పరిహారం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చట్టాలు తీసుకురావాలి. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేన రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి, జిల్లా అధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్, యువ నాయకుడు ఉర్వేత రోహిత్, జిల్లా కోశాధికారి ఉయిక శ్యాంరావు, విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు కోట్నక గణేష్, కార్యదర్శి కుంరం చత్రుఘన్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు మేస్రం మోహన్,గుడిహత్నూర్ పట్టణ అధ్యక్షులు తోడషం లక్ష్మణ్, కుంరం విష్ణు, నైతం గణేష్ మహిళా సేన నాయకురాళ్లు తోడషం ధనలక్ష్మి, గేడం సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయురాలిగా కనకం సౌజన్య



**తెలంగాణ పత్రిక కరీంనగర్, సెప్టెంబర్ 5:**

జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిలో కనకం సౌజన్య ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయురాలిగా ఎంపికై తన ప్రతిభను చాటుకున్నారు. ఆమె నగునూరులోని జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. వ్యాయామ విద్యారంగంలో విశేష సేవలు అందిస్తూ ఎంతోమంది విద్యార్థులను క్రీడల్లో తీర్చిదిద్దిన కనకం సౌజన్య, సుమారు 20 మంది విద్యార్థులను జాతీయస్థాయి క్రీడా పోటీలకు, అలాగే 80 మందికి పైగా విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించి వారి ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించడంలో ఆమె చేసిన కృషికి గుర్తింపుగా జిల్లాస్థాయి ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయురాలి అవార్డుకు ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 5న నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మేయర్ కొలగాని శ్రీనివాస్, జిల్లా విద్యాధికారి చైతన్య జైని ముఖ్య అతిథులుగా పాల్గొని కనకం సౌజన్యను శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బస్సీలాల్, మాజీ ఎస్‌జీఎఫ్ కార్యదర్శి సమ్మయ్య వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్, కుమార్, చిరంజీవి అశోక్ తదితరులు పాల్గొని కనకం సౌజన్యకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడా రంగంలో ఆమె అందిస్తున్న సేవలను వారు అభినందించారు. విద్యార్థులను జాతీయ, రాష్ట్రస్థాయిలో తీర్చిదిద్దుతూ క్రీడా రంగానికి ఆమె అందిస్తున్న సేవలకు ఈ పురస్కారం తగిన గుర్తింపుగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు.



# హమారా ప్రసాద్ ను వెంటనే అరెస్టు చేయాలి

**-మాల సంఘం ఆధ్వర్యంలో. పోలీస్ స్టేషన్ లో వినతి పత్రం అందజేత**

**కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 5.**

కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కోటగిరి పోతంగల్ మండలాలకు చెందిన మాల సంఘం నాయకులు అంబేద్కర్ సంఘ అధ్యక్షులు అభిమానులు హమారా ప్రసాద్ తీరు పై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మహాపురుషులు,అన్ని వరాల ప్రజల హక్కుల కోసం పాటుపడిన డా.బి. ఆర్.అంబేద్కర్ ఆశయాలను కించపరిచేలా ప్రవర్తిస్తున్న హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్టు చేసి తగిన విధంగా శిక్షించాలని మాల సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు.అనంతరం స్థానిక కోటగిరి పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మిర్జాపూర్ సాయన్న, పుప్పల మారుతి మాట్లాడుతూ.....అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం



ఉనికిలో లేదని విమర్శిస్తూ సమాజంలో విద్వేషాలు రెచ్చగొడుతున్న హమారా ప్రసాద్ పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నిత్యం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరును అవమానపరుస్తూ, అవహేళన గా వ్యవహరిస్తూ కుల,మత,జాతుల మధ్య వైషమ్యాలు సృష్టిస్తున్న ఆయనకు తగిన విధంగా శిక్షించాలన్నారు.ఈ రకమైన అప్రతిష్ట చర్యల వల్ల



సమాజంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాల సంఘం ప్రతినిధులు వివిధ గ్రామాల అంబేద్కర్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బ్యాగరి రాములు, కొత్తపల్లి అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు పుప్పల గంగారం పుప్పల సైదయ్య,పాల గంగారం, గైని శంకర్,గైని గజానంద్,మోరె జీవన్ జంగం సాయిలు జ్యోతి పాల్ ,శివ శంకర్,ఎన్.రవి,ఎన్. పవన్,సందీప్,.శాంరావు, విఠల్, గంగారాం,. భూమయ్య, వినయ్. శివశంకర్,తదితరులు పాల్గొన్నారు.

# విశిష్ట సేవలకు (గానకోకిల) కళానికేతన్ నంది అవార్డుల ప్రధానం

**జగిత్యాల, సెప్టెంబర్ 5 (తెలంగాణ పత్రిక):**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఉమాశంకర్ గార్డెన్స్ లో శుక్రవారం అర్ధరాత్రి వరకు కొనసాగిన గానకోకిల కళానికేతన్ 34 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలల్లో సీనియర్ సిటిజెన్స్ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడుగా పిల్లల నిరాధరణకు గురైన వృద్ధులకు విశిష్ట సేవలందిస్తున్న ఇటీవల పొగాకు నియంత్రణకు విశేషంగా కృషి చేస్తూ (టోబాకో) కంట్రోల్ హీరో అవార్డు పొందిన వివిధ సమాజ సేవలు చేస్తున్న రిటైర్డ్ తహసీల్దార్



న్యాయవాది హరిఅశోక్ కుమార్ మరియు వివిధ రంగాల్లో రాణిస్తున్న పలువురు కళాకారులను ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ల చేతుల మీదుగా నంది పురస్కారాలను అందించి ఘనంగా సన్మానించారు. శుక్రవారం అర్ధరాత్రి వరకు కొనసాగిన ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ నాగలక్ష్మి గానకోకిల వ్యవస్థాపక అధ్యక్షుడు ఎలిగేటి రాజేంద్రప్రసాద్ అధ్యక్షుడు ఎలగంధుల రవి ప్రధాన కార్యదర్శి పుప్పాల అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ట చర్యలు

**-ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి**
**-అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్. వై. గిరి**

**కామారెడ్డి ,సెప్టెంబర్ 5, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

వినాయక చవితి ఉత్సవాలు, విగ్రహాల నిమజ్జనం సందర్భంగా కామారెడ్డిజిల్లాలో శాంతిభద్రతలు, ప్రజల భద్రత, మత సామరస్యం కాపాడేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్. వై. గిరి అధికారులను ఆదేశించారు. వినాయక చవితి ఉత్సవాలు సెప్టెంబర్ 14 నుంచి 24వ తేదీ వరకు, విగ్రహాల నిమజ్జనం సెప్టెంబర్ 24న నిర్వహించనున్న నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు ముందస్తు ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో నీటి లోతును ముందుగానే గుర్తించి, ప్రమాదాలు జరగకుండా పోలీసు, మున్సిపల్, రెవెన్యూ, వైద్య, అగ్నిమాపక శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. వినాయక మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు పోలీసు శాఖ నుంచి ముందస్తు అనుమతులు పొందాలని, మైక్ అనుమతులు కూడా తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అనుమతించిన సమయానికి మించి ధ్వని వ్యవస్థలను వినియోగించరాదని, ఆసుపత్రులు, పాఠశాలలు, ప్రార్థనా స్థలాల సమీపంలో అధిక శబ్దంతో మైక్‌లు వినియోగించకుండా నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. నిమజ్జన ప్రాంతాల్లో ప్రొఫెషనల్ ఈతగాళ్లు, పడవలు, రక్షణ జాకెట్లు అందుబాటులో ఉంచాలని, వైద్య బృందాలు, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అగ్నిప్రమాదాల నివారణకు అగ్నిమాపక సిబ్బంది, వాహనాలను అప్రమత్తంగా ఉంచాలని ఆదేశించారు. నిమజ్జనం రోజున శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, నిబంధనల మేరకు మద్యం విక్రయాలపై నిషేధాజ్ఞలు అమలు చేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి, పర్యావరణహిత వినాయక విగ్రహాలను వినియోగించేలా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత







వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జరిగేలా ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించాలని అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్. వై. గిరి కోరారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని తెలిపారు. ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ప్రజలకు ఏవైనా అత్యవసర సమస్యలు లేదా ఇబ్బందులు ఎదురైతే సంబంధిత అధికారులు ఏర్పాటు చేసే టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. టోల్‌ఫ్రీ నంబర్‌ను ప్రజలకు విస్తృతంగా తెలియజేసేలా ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్ హిమబిందు, ఆర్అండ్‌బీ, మిషన్ భగీరథ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సర్వే నంబర్లపై స్పష్టత ఇవ్వాలని రైతు విజ్ఞప్తి

**(తెలంగాణ పత్రిక); సెప్టెంబర్ 05 బొంరాస్‌పేట్:**

బొంరాస్‌పేట్ మండలంలో భూ సర్వే నంబర్లకు సంబంధించి స్పష్టత ఇవ్వాలని సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీ పాలకులను కోరుతూ ఓ ఉప్పరి జగదీశ్వర్ విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 4, 2026న గ్రామ సర్పంచ్ పేరుతో పత్రికలో వెలువడిన ప్రకటనలో పేర్కొన్న సర్వే నంబర్లు తమ భూమికి సంబంధించినవి కావని రైతు తెలిపారు. పత్రికా ప్రకటనలో 113,115, 114, 116,117,118, 119 తదితర సర్వే నంబర్లను ప్రస్తావించినట్లు రైతు పేర్కొన్నారు. అయితే తాము భూమికి సంబంధించిన పాత సర్వే నంబర్ 112 కాగా, ప్రస్తుతం ఉన్న కొత్త సర్వే నంబర్లు 89/90 అని తెలిపారు. పత్రికలో చూపిన సర్వే నంబర్లకు, తమ వద్ద ఉన్న భూమి వివరాల్లోని సర్వే నంబర్లకు ఎలాంటి పొంతన లేదని ఆయన స్పష్టం చేశారు. తమ పొలాన్ని సంబంధిత ప్రకటనలో పేర్కొన్న భూమిగా చూపించడం వల్ల



అనవసరమైన అపోహలు ఏర్పడే అవకాశం ఉందని రైతు ఆందోళన వ్యక్తం చేశారు. తమ భూమి గ్రామపంచాయతీకి సంబంధించిన భూమి కాదని, భూమికి సంబంధించిన అసలు రికార్డులు రెవెన్యూ శాఖ వద్ద ఉన్నాయని తెలిపారు. ఈ విషయంపై గ్రామ సర్పంచ్‌తో పాటు రెవెన్యూ అధికారులు, ఎంపీడీవో, సంబంధిత అధికారులు భూ రికార్డులను పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని రైతు కోరారు. పాత సర్వే నంబర్ 112కు సంబంధించిన రికార్డులు, ప్రస్తుతం ఉన్న 89/90 సర్వే నంబర్ల వివరాలను పరిశీలించి స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పత్రికా ప్రకటనలో పేర్కొన్న సర్వే నంబర్లు, తమ భూమికి సంబంధించిన సర్వే నంబర్లు వేర్వేరుగా ఉన్నందున ఈ అంశంపై పూర్తి స్థాయి పరిశీలన చేసి వాస్తవ పరిస్థితిని ప్రజలకు తెలియజేయాలని కోరారు. ఎలాంటి కక్షపూరిత ఉద్దేశం లేకుండా, అధికారిక రెవెన్యూ రికార్డుల ఆధారంగా భూమి వివరాలను నిర్ధారించి సమస్యకు పరిష్కారం చూపాలని రైతు విజ్ఞప్తి చేశారు. భూమికి సంబంధించిన పత్రాలు, సర్వే రికార్డులు, పాత--కొత్త సర్వే నంబర్లను పరిశీలించి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో సర్వే నంబర్ల విషయంలో ఎలాంటి అపోహలు లేకుండా స్పష్టత ఇవ్వాలని కొత్తగా గ్రామ పంచాయతీ నిర్మిస్తున్న రెవెన్యూ సర్పంచ్ తెలిపిన సర్వే నంబర్ 113,119 నా యొక్క భూమిది అని ఆ రైతు కోరారు రెవిన్యూ అధికారులకు సర్వే నంబర్ వేరు అని పదే పదే చెప్పాను కానీ పట్టించుకోలేదు.

# దోమకొండలో ఎక్సైడ్ బ్యాటరీ షోరూం ఘనంగా ప్రారంభం

**కామారెడ్డి, సెప్టెంబర్ 5, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని దొడ్డి కొమురయ్య మెయిన్ రోడ్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్సైడ్ బ్యాటరీ షోరూంను మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పుట్ట బాపి రెడ్డి, రామస్వామి గౌడ్, మల్లేశం యాదవ్, సుధాకర్



యాదవ్, మహమ్మద్ షమీ, ప్రభాకర్ రెడ్డి, మహమ్మద్ ఖలీల్, మహమ్మద్ నయీమ్, అశోక్, అఖిల్, సలాం, జహీర్, నజీర్, బషీర్, దేవరాజ్, ఇస్మాయిల్, సిరాజ్, ఉబేద్, సాబీర్ తదితరులు పాల్గొని షోరూం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.అన్ని రకాల వాహనాలకు సంబంధించిన నాణ్యమైన ఎక్సైడ్ బ్యాటరీలు అందుబాటు ధరల్లో లభిస్తాయని నిర్వాహకులు తెలిపారు.

## అంగరంగ వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 5**

పట్టణంలోని 40వ వార్డులో నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.స్వామివారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో కళ్యాణోత్సవం జరిపారు.ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. నాయిని బ్రాహ్మణ సంఘం నాయకులు, వార్డు ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిద్ర మత్తులో మున్సిపల్ అధికారులు



**పాలకుర్తి/తొర్రూర్ (తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య**

తొర్రూర్ మున్సిపాలిటీ అంబేద్కర్ సర్కిల్ వద్ద గత రెండు నెలల క్రితం మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ నిమిత్తం తీసినటువంటి గుంతను ఇప్పటివరకు అలాగే ఉంచి యాది మార్చిన మున్సిపల్ అధికారులు, తోరూర్ మున్సిపాలిటీ దినదిన అభివృద్ధి చెందుతున్న తరుణంలో అంబేద్కర్ సర్కిల్ నుండి కంటయపాలెం వెళ్ళు డొంక దారిలో నిత్యం పలు ప్రైవేట్ స్కూల్ బస్సులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు, ద్విచక్ర వాహనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు ఈ పైప్ లైన్ లీకేజీలు పూర్తి చేసి గుంతను పూడ్చి ఆదుకోవాలని విద్యార్థులు స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పిట్టల ఎల్లయ్యపల్లి లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ



**ఓదెల సెప్టెంబర్ 05 తెలంగాణ పత్రిక**

ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం మరియు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని నిర్వహించారు. సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తవుటమ్ సంతోష్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చి ఈ దేశ రాష్ట్రపతిగా అత్యుత్తమ సేవలు అందించారని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థులు తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం సుమలత మరియు పూర్వ ప్రాథమిక పాఠశాల సిబ్బంది పద్మ మరియు మానస. మరియు విద్యా అభిమాని యాదగిరి సమ్మయ్య.. లత. మధురమ్మ మరియువిద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## సీఐ బాబు లాల్ ను కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**ఆత్మకూరు సెప్టెంబర్ 05, (తెలంగాణ పత్రిక):**



ఆత్మకూర్ పోలీస్ స్టేషన్లో నూతనంగా ఎస్హెచ్ ఓ గా బాధ్యతలు స్వీకరించిన సి ఐ బాబులా ల్ ను శనివారం యూత్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. వారిలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్, మండల అధ్యక్షులు తనుగుల సందీప్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుండేబోయిన శ్యామ్,మాదాసి రాజు,యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పిట్టల రాజకుమార్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల ఉపాధ్యక్షులు కాడబోయిన రాజ్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కరీం,అర్షం మురళి, దూరిశెట్టి శ్రవణ్, మానగాని గోపాల్,మోరే శివకుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజన్


## కోటగిరిలో హమారా ప్రసాద్ దిష్టిబొమ్మ దగ్ధం

-ఎమ్మార్పీఎస్ బాన్స్ వాడ నియోజకవర్గ ఇన్చార్జ్ పొంచిరామ్ ఆధ్వర్యంలో.



కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 5.



కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద హమారా ప్రసాద్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. భారత రాజ్యాంగం రచించిన నిర్మత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని మండిపడ్డారు. ప్రపంచ దేశాల్లో ఆయన్ని దేవునిగా భావిస్తారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయనపై దుష్ప్రచారం చేస్తూ పుస్తకాన్ని రాయడం సిగ్గుచేటు అన్నారు. ఈప్పటికైనా అంబేద్కర్ పై మాట్లాడిన అనుచిత వాక్యాలను వెనకకు తీసుకొని ఎడల విడతల వారిగా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ప్రసాద్ ను వెంటనే అరెస్టు చేసి తగిన బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పోశెట్టి వార్డు మెంబర్ కన్నం శ్రీనివాస్ గ్రామ అధ్యక్షులు సోనాలి లాలయ్య యూత్ అధ్యక్షులు దినేష్ పేగులాలయ్య సాయిలు పోశెట్టి అబ్బయ్య ఎడ్ల సాయిలు ఎడ్ల పోశెట్టి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నర్మాలలో ఉచిత ప్రతిమ మెడికల్ క్యాంపు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 5

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని నర్మాల గ్రామంలో సర్పంచ్ అర్చన ఆధ్వర్యంలో రైతు వేదికలో ప్రతిమ మెడికల్ ఫౌండేషన్ నంగునూరు వారిచే శనివారం రోజున ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు గ్రామ ప్రజలు వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన 245 మందికి వైద్యులు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేసి,ఇతర మేజర్ వ్యాదులు ఉన్న వారిని గుర్తించి ప్రతిమ హాస్పిటల్ నంగునూరుకు వెళ్లాలని సూచించారు వచ్చే సోమవారం రోజున ప్రతిమ హాస్పిటల్ బస్సును నర్మాలకు పంపించడం జరుగుతుంది తెలిపారు ఇట్టి క్యాంపులో డాక్టర్లు సాయియోగేష్,ఆకాష్ నందన,రఘువరన్, రాజేశ్, కల్పన,రాజశేఖర్ రెడ్డి, రాజిరెడ్డి, బాల్ శంకర్,వెంకటలక్ష్మి,వాజీద్ హుస్సేన్ ఇతర సిబ్బంది వైద్య సేవలు అందించారు, ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ అర్చన ఆంజనేయులు, ఉపసర్పంచ్ చింతకింది సుదర్శన్ పంచాయతీ పాలక వర్గం ప్రతిమ కోఆర్డినేటర్ పూజం భూమరాజు, గ్రామ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణి చేసిన కౌన్సిలర్స్



జగిత్యాల, సెప్టెంబర్ 5 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణ పరిధిలోని టిఆర్ నగర్ లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కౌన్సిలర్ చాంద్ పాషా దేవేందర్ నాయక్ జిపిఓ శ్రీనివాస్ రేషన్ డీలర్ జెల్ల రవీందర్ కార్డు దారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.

## విద్యార్థులకు ప్రభుత్వ ఉచిత యూనిఫామ్స్ ను పంపిణి చేసిన సర్పంచ్ జమున

జగిత్యాల, సెప్టెంబర్ 5 (తెలంగాణ పత్రిక): జగిత్యాల రూరల్ మండల్ హబ్సిపూర్



ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు వచ్చిన ఉచిత షూస్ యూనిఫామ్స్ లను హబ్సిపూర్ గ్రామ సర్పంచ్ ఇండ్ల జమునరాజేందర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. విద్యార్థులకు త్వరలో మరికొన్ని యూనిఫామ్ టై బెల్ట్ కూడ వస్తున్నాయని తెలిపారు. అక్టోబర్ నుండి పాఠశాలలో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్(టిఫిన్) కూడ అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పంచాయతీ పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్హియరింగ్స్‌ను నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించాలి

-అభ్యంతరాలు, క్లైయిమ్‌లను తగిన ధ్రువపత్రాలతో క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలి

-కామారెడ్డిజిల్లా ఇంచార్జి కలెక్టర్ ప్రతిమా సింగ్

కామారెడ్డి సెప్టెంబర్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డిజిల్లాలో కొనసాగుతున్న హియరింగ్స్ ప్రక్రియపై జిల్లా ఇంచార్జి కలెక్టర్ ప్రతిమా సింగ్ శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి సంబంధిత ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న హియరింగ్స్ ప్రక్రియ, ఇప్పటి వరకు స్వీకరించిన అభ్యంతరాలు, క్లైయిమ్‌లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ప్రతి అభ్యంతరం, క్లైయిమ్‌ను తగిన ధ్రువపత్రాలతో పాటు ఎన్నికల నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని ఇంచార్జి కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అభ్యంతరాలు, క్లైయిమ్‌లకు సంబంధించి సమర్పించిన ధ్రువపత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం మాత్రమే నిబంధనల మేరకు నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో సంబంధిత రికార్డులను కూడా పరిశీలించి, వాస్తవాలను నిర్ధారించుకోవాలని తెలిపారు. హియరింగ్స్ నిర్వహణలో పారదర్శకత, నిష్పాక్షికతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రతి కేసును నిబంధనల ప్రకారం, సమర్పించిన తగిన ధ్రువపత్రాల ఆధారంగా పరిశీలించి, అర్హతకు అనుగుణంగా సరైన నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని సూచించారు. హియరింగ్స్ సందర్భంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి ఆర్డీవోలు, సంబంధిత ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, ఎన్నికల అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వైఫల్యాలపై కదం తొక్కిన బిఆర్ఎస్ వేములవాడలో యువత భారీ ర్యాలీ







వేములవాడ, సెప్టెంబర్, 05, తెలంగాణ పత్రిక.

మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగులను తీవ్రంగా మోసం చేసిందని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు మండిపడ్డారు. శనివారం వేములవాడలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, విద్యార్థులు, యువతతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు 2 లక్షల ఉద్యోగాలు, రూ.4 వేల నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, రూ.5 లక్షల విద్యా భరోసా కార్డులు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చాక ఆ హామీలను గాలికి వదిలేసిందన్నారు. ప్రతి ఏటా వందలాది పాఠశాలలు మూతపడుతున్నాయని, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ ఐటీ రంగాన్ని విస్తరించి యువతకు విస్తృత ఉద్యోగావకాశాలు కల్పించారని గుర్తుచేశారు. రాజన్న ఆలయంలో స్థానికులను కాదని వేరే జిల్లాల వారికి ఉద్యోగాలు ఇవ్వడం దారుణమని, రూ.45 కోట్లతో మంజూరైన ఏటీసీ పనులు ఇప్పటివరకు ప్రారంభం కాలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చకపోతే ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, ఏనుగు తిరుపతిరెడ్డి, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు గుర్తింపుగా ఉపాధ్యాయు లను సన్మానించిన జిల్లా విద్యాశాఖ

కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 5 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



కరీంనగర్ జిల్లాలోని దాదాపు 40 మంది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు డిస్టిక్ బెస్ట్ టీచర్ అవార్డు ప్రకటించడం జరిగింది ఇందులో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయాయిని, ఉపాధ్యాయులే, కాకుండా ప్రైవేట్ పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులను విద్యాశాఖ ప్రకటించడం జరిగింది. మన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా గారి ఆధ్వర్యంలో విద్యాశాఖ ఘనంగా సన్మానించుకోవడం జరిగింది సెప్టెంబర్ 5 డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ప్రతి ఏటా జరుగుతున్నట్టు ఈ సంవత్సరం కూడా వివిధ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు వారు బోధించే బోధన మరియు వారు చేస్తున్న సేవలను గుర్తించి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల ప్రతిభ ఆధారంగా గుర్తించి జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా డిస్టిక్ బెస్ట్ టీచర్ అవార్డును ప్రకటించడం జరిగింది ఇందులో వివిధ కేటగిరీల ప్రకారం ప్రకటించారు గెజిటెడ్ హెడ్మాస్టర్ ఒకటి, ప్రిన్సిపల్ ఒకటి,ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం లు 3, స్కూల్ అసిస్టెంట్లు ఆల్ కేటగిరి 16, పీజీటీ టి జి టి 3, సెకండరీ గ్రేడ్ టీచర్లు 7 ఒకేషనల్ టీచర్ 1, కేజీబీవీఎస్ఓ 1, కేజీబీవీ సి ఆర్ టి 2, ప్రోగ్రాంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ జిల్లా గ్రంధాల చైర్మన్, జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ చిత్రా మిశ్రా గారు, జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైనీ గారు, జిల్లా అధికారులు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్స్,డి సి ఈ బి సెక్రటరీ, అలాగే ఈ కమిటీ మెంబర్స్ వివిధ పాఠశాల లా ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ దిష్టి బొమ్మ దగ్ధం

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 5:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ పట్టణంలో బుధవారం జరిగినటువంటి బిఆర్ఎస్ రైతు మహా ధర్నా కార్యక్రమానికి విచ్చేసినటువంటి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు గాదరి కిషోర్ గుంతకల్లు జగదీశ్వర్ రెడ్డి స్థానిక టిఆర్ఎస్ నాయకులు మిర్యాలగూడ సభలో గౌరవ శాసనసభ్యులు పేదల పెన్నిధి మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత బత్తుల లక్ష్మారెడ్డి ని మరి వ్యక్తిగతంగా విమర్శించడం జరిగింది. వారి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గాదరి కిషోర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసే కార్యక్రమం మరియు బిఎల్ఆర్ కి పాలాభిషేకం చేయడం జరిగింది.రాజకీయాల్లో రాజకీయ విమర్శలు చేయవచ్చు కానీ సత్యదూరమైనటువంటి వాక్యాలు చేస్తూ వారి స్థాయిని వారే దిగజార్చుకున్నారు ముఖ్యంగా ఎడమ కాలువ పరిధిలో ఎన్ని వేల క్యూసెక్కులు వస్తున్నాయో ప్రజల సాక్షిగా పచ్చి అబద్ధాలు మాట్లాడడం జరిగింది కనీసం కాల్వలో ఎన్ని వేలకి సెక్యుల నీళ్లు పారుతున్నాయి కూడా తెలియకుండా అంత అవివేకంగా మాట్లాడడం వారికే చెల్లింది ఎలిని నో వర్షా బావ పరిస్థితులలో కనీసం తాగునీటి కూడా ఇబ్బంది పడుతున్నటువంటి పరిస్థితుల్లో రైతు బాంధవుడు రైతు పక్షపాతి అన్న బిఎల్ఆర్ స్వయంగా రైతులను వెంటబెట్టుకొని దేవలపల్లి రిజర్వాయర్ హెడ్ రెగ్యులేటర్ మరియు వజిరాబాద్ మేయర్ కిష్టాపురం మేజర్ కాల్వపల్లి మేజర్ తక్కెళ్ళపాడు లిఫ్టులను రైతుల చేత మీదుగా గేట్లు ఎత్తి నీటి విడుదల చేయడం జరిగింది ప్రతి ఒక్క నీటి బొట్టును రైతు సోదరులు పొదుపుగా వాడుకోవాలని సూచించడం జరిగింది. నీటి ప్రవాహాన్ని ఆరువేల క్యూసెక్కులకు అదేరోజు పెంచడం జరిగింది కనీస అవగాహన లేకుండా స్టేజి మీద సభకు వచ్చినటువంటి రైతులను పార్టీ శ్రేణులను మభ్యపెట్టి తప్పుడు వ్యాఖ్యలు చేయడం జరిగింది. ఇక పర్సనల్గా బిఎల్ఆర్ విషయానికి వస్తే ఆ స్టేజ్ మీద ఉన్న ఎవరు కూడా బిఎల్ఆర్ గురించి మాట్లాడే అర్హత లేనివారే బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వారి ప్రభుత్వానికి సమాంతర ప్రభుత్వాన్ని సొంత ఖర్చులతో నడిపించి సంక్షేమ పథకాలను అందించిన ఘనత బిఎల్ఆర్ కి దక్కింది మీరా మా నాయకుడు గురించి మాట్లాడేది. ఖబర్దార్ గాదరి కిషోర్ ఇంకొక్కసారి బిఎల్ఆర్ గురించి తప్పుగా మాట్లాడితే మిమ్మల్ని మీ పార్టీ శ్రేణుల్ని కాంగ్రెస్ కార్యకర్తలు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ మీకు తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తుంగపహాడ్ ఉమ్మడి గ్రామ సర్పంచులు మరియు మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ బెడుదూరు వెంకటరెడ్డి ఉప సర్పంచ్ నరసింహ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగంట్ల లింగయ్య యాదవ్ సీనియర్ నాయకులు సూది రెడ్డి శేఖర్ రెడ్డి మచ్చ వెంకన్న లావుడి బలరాం నాయక్ సజ్జల అనంత రెడ్డి శాగం కరుణాకర్ రెడ్డి, చెన్నారెడ్డి, కాసాని శ్రీనివాస్, వంచ రవీందర్ రెడ్డి, గౌరవ వార్డు మెంబర్లు రెమడాల శ్రీనివాస్, నందిపాటి ఆశీర్వాదం సజ్జల శ్రీనివాస్ రెడ్డి కొత్త రవి ఉగ్గిడి సందీప్ కాంగ్రెస్ శ్రేణులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 5:**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాచుపల్లి పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతూ సమాజ అభివృద్ధికి విశేష సేవలందిస్తున్న ఉపాధ్యాయులను మాజీ సర్పంచ్, మాజీ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. బాచుపల్లిలోని రెండు ప్రభుత్వ పాఠశాలలతో పాటు ఇందిరానగర్, రాజీవ్‌గాంధీనగర్, సాయినగర్ కాలనీల్లోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన ఆయన అక్కడి ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆగం పాండు ముదిరాజ్ మాట్లాడుతూ..






సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను బోధిస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న గురువుల సేవలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భావిత రాల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఉపాధ్యాయులకు సమాజం ఎల్లప్పుడూ సముచిత గౌరవం ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. విద్యాభివృద్ధితో పాటు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి భవిష్యత్తులోనూ తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు.

# అమలు కాని కాంగ్రెస్ హామీలపై బిఆర్ఎస్ నిరసన

**-ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి...**

**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) సెప్టెంబర్ 05.**

కల్వకుర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సందర్భంగా అమలుకు నోచుకోని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ గద్దెనెక్కిన తర్వాత అన్ని వర్గాలను మోసం చేసిందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు చేపట్టిన ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ నాయకులు గోలి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జి రజిని సాయిచంద్ , వెల్దండ పిఏసిఎస్ చైర్మన్ భాస్కరరావు, మాజీ జెడ్పిటిసి విజిత రెడ్డి, మాజీ




మున్సిపల్ చైర్మన్ ఎద్మ సత్యం ,మండల పార్టీ అధ్యక్షులు విజయ్ గౌడ్, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలమూరు చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కెసిఆర్ పదేళ్ల పాలనలో ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేసిన పథకాలన్నీ ఏమయ్యావో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతమిస్తూ అనేక పథకాలను అమలు చేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఆరు గ్యారంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని గోలి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు మహిళలకు నెలకు 2,500 ఆడబిడ్డలకు తులం బంగారం వృద్ధులకు 4 వేలు పింఛన్ హామీలు ఏమయ్యావో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ కార్డుల గురించి ప్రశ్నించి ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ,బిఆర్ఎస్ నాయకులు మాజీ వైస్ చైర్మన్ షాహిద్ మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, పిఏసిఎస్ చైర్మెన్ గంప వెంకటేష్, తలసాని జనార్ధన్ రెడ్డి, సర్పంచ్ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, లక్ష్మీ నరసింహారెడ్డి రెడ్డి, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు కౌన్సిలర్ పాపి శెట్టి రామ్, కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రావు,పుట్టా రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఐజాక్, మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్, మార్చాల సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి, చెరుకూరు మాజీ ఉపసర్పంచ్ నరసింహ, కల్వకుర్తి వెల్దండ, ఆమనగల్, చెందిన సర్పంచులు బీఆర్ఎస్ నాయకులు గండికోట రాజు, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులుగా.. ప్రత్యేక వేడుకలు

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ సెప్టెంబరు 5:**

గురుపూజోత్సవం సందర్భంగా సూరారంలోని నాలెడ్జ్ ఐకాన్ పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులే ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి తరగతులను నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ అంశాలను ఆత్మవిశ్వాసంతో బోధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. భారత మాజీ రాష్ట్రపతి, మహోన్నత విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయుల స్థానంలో నిలబడి పాఠాలు బోధించడం ద్వారా గురువుగా ఉండటంలోని బాధ్యత, సహనం, కృషిని విద్యార్థులు అనుభవించారు. ఈ కార్యక్రమం వారిలో



ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు ఉపాధ్యాయుల పట్ల మరింత గౌరవభావాన్ని కలిగించింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ గురువుల పట్ల ప్రేమ, గౌరవం, కృతజ్ఞతలను వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్ ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమ నిర్వహణకు ప్రోత్సాహం అందించిన పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్ మాట్లాడుతూ.. "ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు బోధించే వ్యక్తి కాదు.. విద్యార్థి జీవితానికి దిశానిర్దేశం చేసే మార్గదర్శి. జ్ఞానం, విలువలు, ప్రోత్సాహంతో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత గురువులపై ఉంది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతులు నిర్వహించడం ద్వారా వారి బాధ్యతలను అర్థం చేసుకునే అవకాశం లభించింది" అన్నారు. విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ, మానవతా విలువలను అలవర్చుకున్నప్పుడే విద్యార్థి సంపూర్ణ వ్యక్తిత్వాన్ని సాధిస్తాడని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏ రంగంలో ఉన్నా తమకు జ్ఞానాన్ని అందించిన గురువులను గౌరవించాలని విద్యార్థులకు సూచించారు.

# జీవో 97 పై కాంగ్రెస్ సర్కార్ ను అసెంబ్లీలో ఎండగడతాం



**-పాలిటెక్నిక్ విద్యార్థులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది.**

**-అగ్రహారం పాలిటెక్నిక్ కాలేజ్ విద్యార్థులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**వేములవాడ, సెప్టెంబర్, 05, తెలంగాణ పత్రిక**



పాలిటెక్నిక్ కళాశాలల ఆస్తులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కన్ను.. జీవో 97 వెనుక అసలు ఉద్దేశాన్ని బయటపెడతాం.పాలిటెక్నిక్ కళాశాలల విలువైన భూములు, ఆస్తులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కన్నేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఆరోపించారు.పాలిటెక్నిక్ కళాశాలలను లేబర్ డిపార్ట్‌మెంట్ పరిధిలోకి



తీసుకువచ్చేందుకు తీసుకొచ్చిన జీవో నంబర్ 97 వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని అసెంబ్లీ వేదికగా ఎండగడతామని స్పష్టం చేశారు.జీవో 97ను రద్దు చేసే వరకు, విద్యార్థుల సమస్యలు పరిష్కరించే వరకు బీఆర్ఎస్ పార్టీ వారి వెంట ఉంటుందని భరోసా ఇచ్చారు

# రాబోయేది కారు సర్కారే

**... పట్లోళ్ల కార్తిక్ రెడ్డి**

**రాజేంద్రనగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 05 తెలంగాణ పత్రిక..**

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో అన్ని రంగాల్లో విఫలమైందని రాజేంద్రనగర్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా రాజేంద్రనగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నేతలు కార్తీక్‌రెడ్డి, స్వామిగౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి పాదయాత్రగా బుద్వేల్ చేరుకుని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. విదేశాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం సకాలంలో ఆర్థిక సాయం అందించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపి



ంచారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. రాబోయేది కెసిఆర్ ప్రభుత్వమేనని అన్నారు.

# పారదర్శకంగా ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చేపట్టాలి

**-కామారెడ్డి జిల్లాఅదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి**



**కామారెడ్డి, సెప్టెంబర్ 5, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి పట్టణంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్--2026) కార్యక్రమాన్ని నిబంధనల ప్రకారం పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి అధికారులను, సిబ్బందిని ఆదేశించారు.శనివారం కామారెడ్డి పురపాలక సంఘం పరిధిలోని పోలింగ్ కేంద్రం నంబర్ 262 పరిధిలో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ నిర్వహణ తీరును పరిశీలించి, అర్హత కలిగిన ప్రతి ఓటరు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఓటర్ల వివరాల్లో అవసరమైన సవరణలు, మార్పులు, చేర్పులు, తొలగింపులు తదితర ప్రక్రియలను ఎన్నికల నిబంధనల మేరకు చేపట్టాలని తెలిపారు. ఓటర్ల నుంచి అందే దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి, ఎలాంటి లోపాలకు తావులేకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో పరిశీలించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ రవి తేజ, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ టి. పర్వతాలు, సూపర్‌వైజర్ అధికారులు, వార్డు అధికారులు, బూత్ స్థాయి అధికారులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వార్తక సంఘం కార్యవర్గాన్ని అభినందించిన

**-ఎమ్మెల్సీ ఎల్. రమణ**



**జగిత్యాల, సెప్టెంబర్ 5 (తెలంగాణ పత్రిక):**

జగిత్యాల చాంబర్ ఆఫ్ కామర్స్( వర్తక సంఘం) అధ్యక్షునిగా కమటాల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా పెద్ది శ్రీనివాస్ కోశాధికారిగా కప్పల శ్రీకాంత్ ఉపాధ్యక్షునిగా ఎలిమిల్ల చంద్రకాంత్ సహాయ కార్యదర్శిగా సామ సునీల్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శాసన మండలి ఉపనేత ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడంతో పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్సీ ఎల్. రమణ అభినందించారు. కౌన్సిలర్ కోరుకంటి రాము నాయకులు వొళ్లెం మల్లేశం నిరంజన్ తదితరులు ఉన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

**ముధోల్:05సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)**



మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ అక్షర పాఠశాల డైరెక్టర్, ఉపాధ్యాయులు జరి కోట్ సుభాష్ ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డును అందుకున్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయుల దినోత్సవ పురస్కాలను అందజేశారు. దీంతో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, విద్యాధికారి భోజన్న చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అవార్డును అందుకున్నారు. ఈ సందర్భ ంగా అవార్డు గ్రహీత మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు నాణ్యమైన విద్య తోపాటు క్రమశిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. దీంతో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న సుభాష్ ను ఉపాధ్యాయులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్

## అనారోగ్య బాధితుడికి ఆర్థిక సాయం అందించిన హమ్ స్వచ్ఛంద సంస్థ



**కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 5 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)**

కరీంనగర్ పట్టణంలో పట్టరాంపురం ప్రాంతానికి చెందిన సంపత్ అనారోగ్యంతో పాటు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కామ్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ ఘనపూర్ సాగర్ మానవత్వంతో స్పందించారు సంపత్ షుగర్ మరియు బయోపిక్ వ్యాధితో బాధతో పాటు రెండు కళ్ళు కనిపించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న సాగర్ బాధితుకి ఇంటికి వెళ్లి పరామర్శించారు ఈ సందర్భంగా సంపత్ కుటుంబానికి 4000 రూపాయల ఆర్థిక సాయం అందించాడు అనారోగ్యంతో బాధపడుతున్న సంపదను ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి భవిష్యత్తులోనూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ఆపదలో ఉన్న వారికి తనవంతు ఆర్థిక సాయం అందిస్తూ మరోసారి మానవత్వాన్ని చాటుకున్న హం స్వచ్ఛంద సంస్థ చైర్మన్ ఘనపూర్ సాగర్ పై పలువురు అభినందన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సంస్థ కోశాధికారి ఈ తిరుపతి శేఖర్ పాల్గొన్నారు.

## షాబాద్‌లో బీఆర్ఎస్ భారీ బైక్ ర్యాలీ



**తెలంగాణ పత్రిక, షాబాద్, సెప్టెంబరు 5:**

విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం షాబాద్‌లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు చేవెళ్ల నియోజకవర్గంలోని షాబాద్‌లో మాజీ జెడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్‌తో కలిసి మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సకాలంలో అందించడంతో పాటు ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్‌ను అమలు చేయాలని కోరారు. యూత్ డిక్లరేషన్‌లో పేర్కొన్న హామీలను నెరవేర్చాలని అన్నారు. ర్యాలీలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, యువజన, విద్యార్థి విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా యువతకు క్రికెట్ కిట్లు, పలువురికి బహుమతులను అందజేశారు. విద్యార్థులు, యువత హక్కుల కోసం బీఆర్ఎస్ ప్రజల తరఫున నిరంతరం పోరాడుతుందని నాయకులు తెలిపారు.

# తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రాక సందర్భంగా మిర్యాలగూడ పట్టణ బీసీ జేఏసీ నాయకుల ముందస్తు అరెస్ట్

**-ఉదయం ఇంటి వద్ద అదుపులోకి తీసుకొని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలింపు**

**-ముందస్తు అరెస్టులతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరు అన్నారు.....బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్**

**మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 5:(తెలంగాణ పత్రిక):-**




బీసీ బిడ్డ మహిళా బలహీన వర్గాల నాయకురాలు మంత్రి కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరపు చేసి తొలగించడం చాలా అన్యాయం దుర్మార్గం అక్రమ ముందస్తు అరెస్టులతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరు అన్నారు. ఈరోజు నకిరేకల్ నియోజకవర్గం పర్యటనకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక సందర్భంగా ముందస్తుగా మిర్యాలగూడ పట్టణ బీసీ జేఏసీ నాయకులను ఉదయం ఇంటిదగ్గర అదుపులోకి తీసుకొని మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది అన్నారు ఈ సందర్భంగా బీసీ జేఏసీ మిర్యాలగూడ పట్టణ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడమే సవాల్గా మారిందని దీనికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అని అన్నారు మొన్న జరిగిన బడుగు బలహీన వర్గాల బీసీ బిడ్డ మహిళా మంత్రి కొండ సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరపు చేసి తొలగించడం చాలా అన్యాయం దుర్మార్గం కొండా సురేఖ పక్షాన బీసీ సంఘాలు బీసీ జేఏసీ బీసీ సమాజం పక్షాన మేము చాలా తీవ్రంగా తెలంగాణ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ ఖండిస్తున్నాం కాంగ్రెస్ పార్టీలో రెడ్డిలకు న్యాయం బీసీలకు కాంగ్రెస్ పార్టీలో బీసీ వర్గాలకు తగిన న్యాయం ప్రాతినిధ్యం తగ్గడం లేదన్నారు బీసీ మహిళ నాయకత్వాన్ని బలోపేతం చేయాల్సిన సమయంలో కొండా సురేఖ పై తీసుకున్న నిర్ణయం నిర్ణయం బీసీ సమాజం మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందన్నారు మహిళా సాధికారత సామాజిక న్యాయం సమానత్వం గురించి మాట్లాడుతున్న రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ మాట్లాడుతున్నారని అదేవిధంగా మరి ఒక బీసీ మహిళ నాయకురాలు రాజకీయంగా ఎదిగితే ఇదే నా కాంగ్రెస్ పార్టీలో గౌరవం విలువలు రానున్న ఎన్నికల్లో బీసీ సమాజం ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన సమాధానం చెబుతామన్నారు ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం మారిందని దీనికి రాష్ట్రప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు అక్రమంగా అక్రమంగా నిర్బంధించడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని అక్రమ ముందస్తు అరెస్టులతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరు అన్నారు ఇప్పటికైనా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న బీసీ సోదరులందరూ ఐక్యమత్యమై ఏకతాటి పైకి వచ్చి మన హక్కులను మన రాజ్యాధికారం సాధించుకొని దక్కించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక, భారతీయ జనతా పార్టీ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొట్టు సోములు ముదిరాజ్, భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు బంటుగిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో విద్యార్థులు, యువతకు తీవ్ర అన్యాయం

**-కామారెడ్డిమాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్**

**కామారెడ్డి, సెప్టెంబర్ 5, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోందని కామారెడ్డి మాజీ శాసన సభ్యులు గంప గోవర్ధన్ విమర్శించారు. విద్యార్థి, యువతకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పార్టీ పక్షాన నిరంతర పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 420 మోసాలపై బీఆర్ఎస్ పార్టీ పోరుబాటలో భాగంగా శనివారం ఉదయం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల గ్రౌండ్ వద్ద నుంచి భారత రాష్ట్ర సమితి యువజన, విద్యార్థి విభాగం కామారెడ్డి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా గంప గోవర్ధన్ మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు వాటి అమలులో ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ప్రధానంగా విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు, కాలేజీ విద్యార్థినులకు ఉచిత స్కూటీ, అర్హులైన నిరుద్యోగ యువతకు ప్రతినెలా రూ.4,000 నిరుద్యోగ భృతి, అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఇచ్చిన హామీల విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులతో పాటు కార్యకర్తలు నిరుద్యోగులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ పకడ్బందీగా పూర్తి చేయాలి





**-12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తీసుకోవాలి**

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-ఎస్ఐఆర్ లో భాగంగా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లిలో రాజకీయ పార్టీలతో సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్**

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్,05, తెలంగాణ పత్రిక.**

ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ ) ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ )లో భాగంగా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో బీ ఎల్ ఏలతో నిర్వహించిన సమావేశానికి శనివారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కింద నో మ్యాపింగ్ ఓటర్లు, అనామలీస్ ఓటర్లు ఎందరు ఉన్నారని? నూతన ఓటర్లు ఎందరు దరఖాస్తు చేసుకున్నారో ఆరా తీశారు. మండలం మొత్తం 1,217 మంది నో మ్యాపింగ్ ఓటర్లు, అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీ చేశామని అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కింద ఆయా ఓటర్లకు బూత్ లెవల్ అధికారి(బీ ఎల్ ఓ) ఎన్నికల సంఘం గుర్తించిన 12 రకాల గుర్తింపు కార్డులో ఏదైనా ఒకటి తీసుకోవాలని తెలిపారు.ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. తహసీల్దార్లు, బీఎల్ఓ సూపర్ వైజర్లు అన్ని గ్రామాల్లో . ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పరిశీలించాలని ఆదేశించారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో ఈ నెల 06.09.2026 (ఆదివారం) అలాగే ఈ నెల 12.09.2026 (శనివారం), 13.09.2026 (ఆదివారం) లలో ఓటరు నమోదు ప్రత్యేక ప్రచార కార్యక్రమము నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఓటరు నమోదు అధికారుల (ఈఆర్ఓ/ ఏఈఆర్ఓ) కార్యాలయాల్లో క్లెయిమ్‌లు, అభ్యంతరాలతో పాటు, ఫారం-6, ఫారం-7, ఫారం-8 ద్వారా తమ క్లెయిమ్‌లు కూడా సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.లిప్రణాళిక ప్రకారం చదవాలిలివిద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. వార్షిక పరీక్షలకు ఇప్పటి నుంచే ఒక ప్రణాళిక ప్రకారం చదవాలని తెలిపారు. చదవడంతో పాటు రాయడం కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రతి రోజూ తరగతికి హాజరు కావాలని, ప్రతి పాఠ్యాంశాన్ని శ్రద్ధగా చదవాలని సూచించారు. ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఆర్డీవో కే ఎస్ బీ కుమారి, తహసీల్దార్ అబూ బాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ గెల్వలాంబ మాత బ్రహ్మోత్సవాల్లో భక్తిశ్రద్ధలతో వెండి ఖడ్గం

**-వంగూరు మాజీ సర్పంచ్ గణేష్ రావు కుటుంబ సభ్యులు ..**

**తెలంగాణ పత్రిక (సెప్టెంబర్ 05 )(కల్వకుర్తి)**

వంగూర్ మండలంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ గెల్వలాంబ మాత బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులు తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఈ సందర్భంగా వంగూర్ మాజీ సర్పంచ్ వేనేపల్లి గణేష్ రావు దంపతులు అమ్మవారికి ప్రత్యేక కానుకగా రూ.50,000 విలువైన వెండి ఖడ్గాన్ని సమర్పించారు. ఆలయానికి చేరుకున్న గణేష్ రావు



దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వెండి ఖడ్గాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రీ శ్రీ గెల్వలాంబ మాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం మరింత వైభవంగా నిర్వహించాలని కోరుకున్నారు.వెండి ఖడ్గం సమర్పించిన వేనేపల్లి గణేష్ రావు దంపతులను ఆలయ నిర్వాహకులు, భక్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు ఉన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# జిల్లాలో ఎరువులకు కొరత లేదు





**-వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉండి సేవలు అందించాలి**
**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-చందుర్తి పీఏసీఎస్ లో జిల్లా కలెక్టర్ తనిఖీ**

చందుర్తి, సెప్టెంబర్ ,05, తెలంగాణ పత్రిక.

జిల్లాలో పంటల సాగుకు కావాల్సిన ఎరువులకు కొరత లేదని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.చందుర్తి మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీఏసీఎస్ లో ఎంత యూరియా ఉంది? ఎంత వచ్చింది? యాప్ ద్వారా రైతులు బుకింగ్ చేసుకున్న వివరాలు మొబైల్, రిజిస్టర్ లో పరిశీలించారు. ఆన్లైన్, పీఏసీఎస్ లో యూరియా నిల్వలను సిబ్బందితో లెక్కించి తనిఖీ చేయించారు.పీఏసీఎస్ లో రైతులు యూరియా తీసుకువెళ్లేందుకు రాగా, వారితో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఎక్కడి నుంచి వచ్చారు? ఎన్ని ఎకరాల భూమి ఉంది? ఏ ఏ పంటలు సాగు చేస్తున్నారు? యాప్ వినియోగిస్తున్నారా? సేవలు ఎలా ఉన్నాయో వారిని అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... జిల్లాలో ఎరువులకు కొరత లేదని తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. సాగుకు అనుగుణంగా ఎరువులు తీసుకువెళ్లాలని సూచించారు. యాప్ లో రైతులు ఎరువులు బుకింగ్ చేసుకునేందుకు వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, ఏడీఏ ప్రదీప్ సిబ్బంది ఉన్నారు.

# ఆదివాసి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**-గొండ్వానా సంక్షేమ పరిషత్ మరియు**
**-ఆదివాసీ సర్పంచుల డిమాండ్**

వెంకటాపురం. (నూగురు) సెప్టెంబర్. 05.
తెలంగాణ పత్రిక :



వెంకటాపురం మండలంలో ఇటీవలే అడవిలో ప్రేజర్ బాంబు పేలి మరణించిన నూగూరు కాలనీకి చెందిన మడకం నాగేశ్వరరావు కుటుంబాన్ని ఆదుకోవాలని,గొండ్వానా సంక్షేమ పరిషత్/ఆదివాసి సర్పంచులు డిమాండ్ చేశారు.జిఎస్పీ,మరియు ఆదివాసీ సర్పంచుల ఆధ్వర్యంలో వెంకటాపురం మండల తాసిల్దార్ ని కలిసి అడవిలో జీవన ఉపాధి కోసం కంక బొంగుల కోసం వెళ్లిన మడకం నాగేశ్వరరావు ప్రెజర్ బాంబు పేలి ఘటనలో మరణించారని, ఆ కుటుంబానికి ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందేలా చూడాలని తాసిల్దార్ వేణుగోపాల్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రల కన్వీనర్ సొంది వీరయ్య మాట్లాడుతూ.ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు కాలనీ గ్రామానికి చెందిన మడకం నాగేశ్వరరావు కర్రగుట్టల సమీపంలో బుధ వారం జరిగిన విషాదకర ట్రెజర్ బాంబు పేలి ఘటన లో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని నిరాశ్రయు లయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆలాగే ఆదివాసుల జీవన విధి విధానం అడవితో ముడిపడి ఉంటుందని, అలాంటప్పుడు పోలీసు యంత్రాంగం ఆపరేషన్ కగార్ పూర్తయిందని చెప్పి, ప్రెజర్ బాంబులు తొలగి ంచకుండా ఆదివాసి బిడ్డలను రక్తపు మడుగుల్లో బలి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్త పరిచారు. వెంటనే అడవుల్లో మిగిలి ఉన్న ప్రెజర్ బాంబుల తొలగించి ఆదివాసి జీవన విధానానికి తోడ్పడాలని,మృతి చెంది నిరాశ్రయులైన మడకం నాగేశ్వరరావు కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు కార్యక్రమంలో. గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి.జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్,వెంకటాపురం మేజర్ సర్పంచ్ తాటి సరస్వతి,బెస్తగూడెం సర్పంచ్ భీమేశ్వరి,పాత్రపురం సర్పంచ్ బొగ్గుల పుష్పవతి, తిప్పపురం సర్పంచ్ చందా శిరీష,మాజీ సర్పంచ్ జజ్జరి నారాయణమ్మ,సూరవీడు సర్పంచ్ ఇర్ప మురళి,పూనేం సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు, యువత సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-ఫీజు రీయింబర్స్మెంట్, జాబ్ క్యాలెండర్ అమలు చేయాలి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు..**

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 5:(తెలంగాణ పత్రిక):-






మిర్యాలగూడ: కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్య ంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు నాయ కత్వంలో విద్యార్థులు, యువత సమస్యలపై నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలోని రెడ్డి కాలనీలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విద్యా ర్థులు, యువతతో సమావేశం నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని నాయ కులు విమర్శించారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకా యిలను వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ను అమలు చేయాలని, యూత్ డిక్లరేషన్లో పేర్కొన్న హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి భారీగా బైక్ ర్యాలీగా బయలుదేరి గాంధీ బొమ్మ, బస్టాండ్ మీదుగా రౌండ్ వరకు యువత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యువత పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలపై నినాదాలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్నా విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యలను పట్టించుకోకుండా కాలయాపన చేస్తోందని, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువనాయకులు నల్లమోతు సిద్ధార్థ, ఎండి. యూసుఫ్, ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, ఎండి.ఇలియాస్ ఖాన్, అంగోతు హాతిరాం నాయక్, కుందూరు వీరకోటి రెడ్డి, ఎండి. మగ్దుంపాషా, ఎండి.మాజీద్, బిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.షోయబ్, యర్రమళ్ళ దినేష్, పిసికే ప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, విద్యార్థి నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి కి సన్మానం

కామారెడ్డి ,సెప్టెంబర్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ మోడెగాం ఎంపియుపిఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఎం.పి.యు.పి.ఎస్ మోడెగాం పాఠశాల ఉపాధ్యాయుడు హనుమంతోల్ల బాలకిషన్ ఎస్జిటి ని ఈరోజు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా కళాభారతి ఆడిటోరియంలో డిఈఓ మల్లికార్జున్ మరియు మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమరాణి మరియు గ్రంధాల చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా హనుమంతుల హనుమంతోల్ల బాలకిషన్ ఎన్నిక కావడం అభినందనీయం కళాభారతిలో డిఇఓ మల్లికార్జున్ మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భ ంగా ఉపాధ్యాయుడు హనుమంతోల్ల బాలకిషన్ మాట్లాడుతూ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడం ,విద్యార్థుల సంఖ్యను పెంచడం అదే విధంగా గ్రామస్తులు సహకారంతో పాఠశాలను అభివృద్ధి చెయడం వలనఈ అవార్డును సొంతం చేసుకున్నట్టు ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా భూంపల్లి గ్రామస్తులు మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం అభినందనీయమని ఇంకా ఉన్నత స్థాయి కి ఎదగాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్ బైక్ ర్యాలీ



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 5:

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. 286వ డివిజన్ కుత్బుల్లాపూర్ నుంచి ర్యాలీ ప్రారంభమై వివిధ ప్రాంతాల మీదుగా కొనసాగింది. అనంతరం నిర్వహించిన సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. ర్యాలీలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ డీసీసీ ఉపాధ్యక్షుడు ధమ్మని శ్రవణ్‌కుమార్, జిల్లా కార్యదర్శి జాకీర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యుడు బాలప్ప, కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు పిట్ల ప్రవీణ్‌కుమార్, పద్మనగర్ డివిజన్ సీనియర్ నాయకుడు గడ్డం రాజేందర్‌రెడ్డి, పేట్‌బషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్‌గౌడ్, గణేష్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు రాధాకృష్ణ, మహిళా డివిజన్ అధ్యక్షురాలు సుజాతయాదవ్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బి.రంగయ్య, మాజీ డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, గుమ్మడి మధుసూదన్‌రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అశ్విని, పద్మ, రేష్మ, జి.అంజయ్య, డి.ఆనంద్, జి.రమేష్, డివిజన్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు సత్యనారాయణతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో ఉపాధ్య దినోత్సవం



కామారెడ్డి ,సెప్టెంబర్ 5, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని మర్కల్ గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి నందు ఉపాధ్యాయ దినోత్సవాన్ని చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది.ముందుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి జ్యోతిప్రజ్వలన చేసి, కార్యక్రమం ను ఆరంభించారు. తధనంతరం ఉపాధ్యాయ దినోత్సవ గొప్పదనాన్ని, సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు ఉపాధ్యాయ వృత్తి కి అందించిన సేవలను గురించి వివరించారు. తర్వాత విద్యార్థులు ఉపన్యాసాలు, ఆటపాటలతో అలరించారు. మరియు గురువులందరిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్. కృష్ణవేణి, కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ కే . వనజ, సభ్యులు ప్రియాంక అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రత్నాకర్ కుటుంబాన్ని పరామర్శించిన డీసీసీ అధ్యక్షుడు నందయ్య



జగిత్యాల, సెప్టెంబర్ 5 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణం టి.ఆర్ నగర్ కు చెందిన ఇటీవల చెన్న రత్నాకర్ మరణించడంతో అయన చిత్ర పటానికి పూలతో నివాళులు అర్పించిన జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జెల్ల రవీందర్ తో కలిసి పరామర్శించారు. రత్నాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఘనంగా ఐజేయు మండల అధ్యక్షుడు జహీర్ జన్మదిన వేడుకలు

-మీడియా మిత్రుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు...



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)సెప్టెంబర్ 05

కల్వకుర్తి పట్టణంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) మండల అధ్యక్షుడు మహమ్మద్ జహీర్ జన్మదిన వేడుకలు మీడియా మిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జహీర్ కేక్ కట్ చేయగా, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, అభిమానులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జహీర్ భవిష్యత్తులో మరిన్ని పుట్టినరోజులు ఆనందంగా జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవిస్తూ జర్నలిజం రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మీడియా మిత్రులు ఆకాంక్షించారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, ప్రజల గొంతుకగా నిలుస్తూ జర్నలిజం రంగంలో జహీర్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,జర్నలిస్టులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ఉరివేసుకొని వ్యక్తి మృతి

రాజేంద్రనగర్ ప్రతినిధి ఆగస్టు 05 తెలంగాణ పత్రిక.



మద్యం మత్తులో ఓ వ్యక్తి కుటుంబ సభ్యులతో గొడవ పడి ఉరి వేసుకొని హత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని అలికోల్ తండా కు చెందిన కేతావత్ తుక్యా అదే గ్రామానికి చెందిన కేతావత్ మోతి దంపతులు వీరికి సంతానం లేకపోవడంతో మోతి సొంత చెల్లిని పెళ్లి చేసుకున్నాడు వీరికి ఒక కుమారుడు కుమార్తె తూక్య నిత్యం మద్యం సేవించి తన భార్యలతో గొడవపడేవాడని యధావిధిగా గురువారం నాడు మద్యం సేవించి కుటుంబ సభ్యులతో గొడవపడి ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయి మద్యం మత్తులో జన చైతన్య వెంచర్ లో ఉన్న ఒక చెట్టుకి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు .కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆలయ ప్రాంగణంలో మద్యం సేవించొద్దన్నందుకు దాడి

-ముగ్గురు నిందితుల అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 5:

గాంధీనగర్‌లోని కట్టమైసమ్మ ఆలయ ప్రాంగణంలో మద్యం సేవిస్తున్న ముగ్గురిని మందలించిన ఆలయ సిబ్బందిపై దాడికి పాల్పడిన ఘటనపై జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను గుర్తించి శుక్రవారం అరెస్టు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఆలయ ప్రాంగణంలో కార్తీక్, రంజిత్, షైరామ్‌లు మద్యం సేవిస్తున్నారు. దీనిని గమనించిన ఆలయానికి చెందిన రాము వారిని మందలించాడు. దీంతో ఆగ్రహించిన ముగ్గురూ రాముతో వాగ్వాదానికి దిగి, అనంతరం అతనిపై దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై రాము ఇచ్చిన ఫిర్యాదు మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితులను గుర్తించిన పోలీసులు సెప్టెంబర్ 5న ముగ్గురిని అరెస్టు చేశారు. అనంతరం వారిని న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

## యువతను మోసం చేసిన కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

-ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 5:






ఆచరణకు సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చి యువతను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నిర్వహిస్తున్న వారం రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం నాలుగో రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో భారీ ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఆధ్వర్యంలో గండిమైసమ్మ నుంచి ఐడీపీఎల్ వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం ఐడీపీఎల్ చౌరస్తాలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో యువతకు అనేక హామీలు ఇచ్చిందని వారు ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి వంటి హామీల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగ యువత ఆందోళనలు చేస్తుంటే ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించకుండా పోలీసులను ఉపయోగించి అరెస్టులు చేయడం సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ అనేకసార్లు పదవులను తృణప్రాయంగా వదిలేశారని పేర్కొన్నారు. పదవులు, రాజీనామాలు ఆయనకు కొత్త కాదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాలంతో పోటీ పడుతూ నేటితరం యువత ముందుకు సాగుతోందని, 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ఒకసారి మోసపోయిన యువత మరోసారి మోసపోయే పరిస్థితిలో లేదన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కుత్బుల్లాపూర్‌లో కొందరు రాజకీయ ప్రత్యర్థులు అర్హత లేకున్నా కొబ్బరికాయలు కొడుతూ చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు. ఇప్పటి వరకు చెడ్డీ గ్యాంగ్‌ల గురించి విన్నామని, ఇప్పుడు కొబ్బరికాయల దొంగలు కూడా తయారయ్యారని వ్యాఖ్యానించారు. జెన్-జీ యువతను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో రాష్ట్ర యువత తగిన సమాధానం చెబుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు, యువకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గులాబి తో గుబాలించిన వెంకటాపురం మండల కేంద్రం







-500 బైకులతో కదం తొక్కిన కార్యకర్తలు

-తప్పుడు వాగ్దానాలు ఇక చెల్లవు మండల అధ్యక్షులు గంప రాంబాబు

వెంకటాపురం. (నూగురు) సెప్టెంబర్.0 5.

తెలంగాణ పత్రిక: :

వెంకటాపురం మండల కేంద్రంలో గులాబీ దండు అధినేత కెసిఆర్. ఆదేశాలతో కేటీఆర్ పిలుపు మేరకు భారీ సంఖ్యలో 500 బైకుల తో వెంకటాపురం మండల కేంద్రంలో గులాబీ రంగు పులమకుంది. వెంకటాపురం. బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు పిలుపుమేరకు మండలంలో ఉన్న కార్యకర్తలు గ్రామ శివారులో ఉన్న పెట్రోల్ బంకు వద్ద నుండి శివాలయం గుడి వరకు భారీ ర్యాలీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ములుగు జిల్లా అధ్యక్షులు. కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదని తప్పుడు వాగ్దానాలతో ఆరు గ్యారెంటీ ల పేరుతో 420 వాగ్దానాలు ఇచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. మహిళలకు 2500 ఇస్తానని అలాగే వృద్ధులకు వితంతువులకు 2000 పెంచుతానని ఇచ్చిన మాట తప్పిన ప్రభుత్వం. కాంగ్రెస్ ప్రభుత్వం అని ఇలా ఇచ్చిన వాగ్దానాలను గొప్పలు చెప్పుకుంటూ పోతున్న అబద్దాల హామీలు ఇచ్చి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చని ప్రభుత్వం అని మండిపడ్డారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వెంకటాపురం మండల అధ్యక్షులు గంప రాంబాబు మాట్లాడుతూ. వెంకటాపురం మండలంలో ప్రధాన సమస్యగా రోడ్లు అధ్వానంగా ఉన్నాయని ప్రజలు నానా అవస్థలు పడుతున్న పట్టించుకోవడంలేదని కానీ ప్రజలను మోసం చేసుకుంటూ పబ్బం గడుపుకుంటున్న ప్రభుత్వం మని ఆయన ఎద్దేవా చేశారు. వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఏం చేశారని గొప్పలు చెప్పుకుంటున్నారు ప్రజలకి అర్థం కావడంలేదని ఆదివాసి విద్యార్థులకు పాఠశాలలలో సరైన ఉపాధ్యాయులు లేక చదువులకు దూరం అవుతున్నారని ఆయన అన్నారు. ఇంత అన్యాయం చేస్తున్న ప్రభుత్వాన్ని ఏమని ఆనాలని ఆయన మండిపడ్డారు. బిఆర్ఎస్ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని వచ్చేది మా ప్రభుత్వమేనని ఇప్పుడు మా కార్యకర్తను ఇబ్బంది చేసిన వారిని ఎవరిని వదలపెట్టబోమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహమూర్తి. మానే రామకృష్ణ. వాజేడు మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి. బోదే బోయిన బుచ్చయ్య. గుడుంబా శ్రీను. షేక్ ముస్తఫా. చెరుకూరి సతీష్. ఆలుబాక సర్పంచ్ పూజారి ఆదిలక్ష్మి. సూరవేడు.సర్పంచ్. ఇర్ప మురళి. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

-ఉపాధ్యాయుల సేవలు సమాజానికి మార్గదర్శకం

-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 5:(తెలంగాణ పత్రిక):-





డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ 138వ జయంతిని పురస్కరించుకొని నిర్వహించే ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాఠశాలలోని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడం మాత్రమే కాకుండా, క్రమశిక్షణ, విలువలు, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి అవసరమైన మార్గనిర్దేశం చేయడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రత్యేకంగా బాలికల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బాధ్యత మరింత గొప్పది ఎందుకంటే ఒక బాలిక చదువుకుంటే ఒక కుటుంబం ఎదుగుతుంది. ఒక బాలిక ఉన్నతంగా ఎదిగితే ఒక తరం మారుతుంది. విద్యావంతురాలైన ఒక మహిళ సమాజాన్ని మార్చగలదు. అందుకే ఈ పాఠశాలలో చదువుతున్న ప్రతి బాలికలో నేను ఒక భవిష్యత్తు డాక్టర్‌ను, ఇంజనీర్‌ను, ఉపాధ్యాయురాలిని, శాస్త్రవేత్తను, పోలీస్ అధికారిణిని, ఐఏఎస్ అధికారిణిని, ప్రజాప్రతినిధిని చూడాలనుకుంటున్నాను అని అన్నారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడికి ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనంతారంలో 'హర్ ఘర్ జల్' పై అవగాహన సదస్సు

-ఇంటింటికీ సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం: సర్పంచ్ రజిత

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 5: తెలంగాణ పత్రిక



జల జీవన్ మిషన్ లో భాగంగా ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామంలో శనివారం 'హర్ ఘర్ జల్' గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆల్ డబ్ల్యూ ఎస్ ఏఈ అఖిల్ పాల్గొని ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా సురక్షిత తాగునీటిని అందించే విధానం, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాల్సిన ఆవశ్యకతపై గ్రామస్తులకు వివరించారు.ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ 100 శాతం పూర్తి చేయడం, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ కార్యాలయం వంటి ప్రభుత్వ సంస్థలకు నిరంతర తాగునీటి సరఫరా కల్పించడం, నీటి నాణ్యత పరీక్షలు వంటి అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు చొప్పరి సాయిలు, కారోబార్ కిరణ్, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, అంగన్‌వాడీ టీచర్లు మంగవ్వ, ఎంకవ్వ, సీఏ రాజశ్రీ, ఆశా కార్యకర్త తార, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు

**తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 5:**
డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలను మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు రూపకల్పనలో ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమైనదని అన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. బాలికల విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. బాలికల విద్యాభివృద్ధి కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధికి కూడా దోహదపడుతుందని అన్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిం చారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యులకు ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంవీఎస్ కళాశాలను రాష్ట్రంలో నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతాం





**-70 కోట్లతో సమగ్ర ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్ కాంప్లెక్స్**
**-తొలి విడతగా 20 కోట్లతో నేడు శంకుస్థాపన**
**-ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**తెలంగాణ పత్రిక సెప్టెంబర్5 మహబూబ్‌నగర్:**
ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అన్ని హంగులతో కూడిన అత్యుత్తమ విద్యాసంస్థగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణానికి ఆయన భూమి పూజ నిర్వహించి, మాట్లాడుతూ వేలాది మంది శాస్త్రవేత్తలు, అడ్మినిస్ట్రేటివ్ అధికారులు, పారిశ్రామికవేత్తలు, రాజకీయ నాయకులను అందించిన ఘనత ఎంవీఎస్ కళాశాలకు ఉందన్నారు. 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ కళాశాలను సుమారు 70 కోట్లతో సమగ్ర ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రణాళిక రూపొందించామని, అందులో భాగంగా తొలి విడతగా 20.50 కోట్లతో శంకుస్థాపన, భూమిపూజ చేస్తున్నట్లు తెలిపారు. మిగిలిన 50 కోట్లను కూడా దశలవారీగా సమకూర్చి కళాశాలను తెలంగాణలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం కళాశాలలో సుమారు 3 వేల 5వందల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బ్యాంకింగ్ సర్వీసెస్, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, సివిల్ సర్వీసెస్ తదితర ఉద్యోగ, పోటీ పరీక్షలకు ఉపయోగపడే కోర్సు లను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. అదేవిధంగా బాలికల కోసం హాస్టల్ నిర్మాణం, కళాశాల గ్రౌండ్ అభివృద్ధి పనులను చేపడుతున్నామని చెప్పారు. ఎంవీఎస్ జూని యర్ కళాశాలలో 15 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ తరహాలో ప్రీ-ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు విద్యా సదుపాయాలను అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడిం చారు. చిన్నారుల నుంచి డిగ్రీ, పీజీ విద్యార్థుల వరకు వేలాది మందికి నాణ్యమైన విద్య అందించేలా మొత్తం ఎంవీఎస్ ప్రాంగణాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని, రాబోయే మూడు, నాలుగు సంవత్స రాల్లో అత్యాధునిక మౌలిక వసతులతో అద్భుతమైన విద్యాసంస్థగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివా స్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, మీడియా కన్వీనర్ సిజె బెనహర్, కార్పొరేటర్లు గుము డాల రాధ గోవర్ధన్ గౌడ్, రమేష్ బాబు, కిషన్ నాయక్, రమేష్ రెడ్డి, ఫక్రు , ఎస్ శేఖర్, మేగ్యా నాయక్, తాహేర్, విట్టల్ రెడ్డి, అనుప ఆంజనేయులు, భాను చందర్ , సోషల్ మీడియా ఇంచార్జ్ ఏర్పుల నాగరాజు, నాయకులు మైత్రి యాద య్య, వాల్దాస్ ప్రతాప్ గౌడ్, చంద్రమౌళి, అబ్దుల్ హక్, నరేష్, మోయిజ్ , కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి ఇఇ కె.రాం చంద్రం, డిఇఇ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి ఐఏఎస్, ఐపీఎస్‌లు, ప్రజాప్రతినిధులు

**- ఉపాధ్యాయుల మాట వినండి జీవితానికి బంగారు బాట వేసుకోండి.**
**-గంజాయి సమాచారం కోసం 1908.. సైబర్ మోసాలకు 1930.. అత్యవసర పరిస్థితుల్లో 112.**

**తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 05 రామగుండం :**
ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జోన్‌లోని ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఎన్టీపీసీ టీటీఎస్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఉపాధ్యాయ దినోత్సవ ప్రాధాన్యతపై రామగుండం సీఐ కృష్ణకుమార్, సైబర్ నేరాల విభాగం ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరి జీవితంలో తల్లిదండ్రులే తొలి గురువులని, వారి తర్వాత ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులు జీవితంలో ఏ స్థాయికి ఎదిగినా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఎల్లప్పుడూ గౌరవించే మనస్తత్వాన్ని కలిగి ఉండాలని సూచించారు. చదువు, వ్యక్తిగత జీవితం లేదా ఇతర అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు, సందేహాలు ఉంటే వాటిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో పంచుకోవాలని తెలిపారు. సమస్యలను మనసులో దాచుకోకుండా వారితో మాట్లాడితే సరైన మార్గనిర్దేశం లభిస్తుందని అన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం వారి భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గంజాయి విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే 1908కు తెలియజేయాలని సూచించారు. సైబర్ నేరాల విషయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు అప్రమ త్తంగా ఉండాలని సీపీ సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపే అనుమానాస్పద లింకు లను తెరవకూ డదని, వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ వంటి సమాచారాన్ని ఎవరికీ వెల్లడించకూడదని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు, ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు లేదా ఇతర ఆపద సమయాల్లో పోలీసుల సహాయం కోసం 112కు కాల్ చేయాలని విద్యార్థులకు వివరించారు. గతంలో అందుబాటులో ఉన్న 100 నంబర్ స్థానంలో ప్రస్తుతం 112 అత్యవసర సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల భద్రత కోసం పోలీసు అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని సీపీ పేర్కొన్నారు.




ఏసీపీలు, సీఐలు, ఎస్‌హెచ్‌ఓలు పాఠశాలల పరిసరాలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ భద్రతా పరిస్థితులను పరిశీలిస్తున్నారని తెలిపారు. అయితే విద్యార్థులే తమ భద్రతకు తొలి రక్షకులని, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదువుకోవాలని, భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని సీపీ ఆకాంక్షించారు. వినాయక చవితిని పురస్కరించుకుని తెలంగాణ సైబర్ భద్రతా విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన “వినాయకుడి నుంచి సైబర్ భద్రత పాఠాలు” అనే అవగాహన పోస్టర్‌ను సీపీ అంబర్ కిషోర్ ఝా, డీసీపీ బి.రామ్‌రెడ్డి ఆవిష్కరించారు. సైబర్ మోసాల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వినూత్న రీతిలో వివరిస్తూ ఈ పోస్టర్‌ను రూపొందించారు.

# హత్యకేసు నిందితుడిపై 180 కేసులు

**తెలంగాణ పత్రిక, (సెప్టెంబర్ 5) హైదరాబాద్ :**
ఆటోడ్రైవర్ అబ్దుల్ రవూఫ్(26) హత్య కేసులో ప్రధాన నిందితుడు జావెద్‌పై తెలంగాణ, కర్ణాటకల్లో 180 కేసులున్నాయి. ఈ హత్య కేసు గురువారం తెల్లవారుజామున వెలుగు చూసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ముగ్గురు నిందితులను శుక్రవారం మైలార్‌దేవుపల్లి పోలీసులు రిమాండ్‌కు తరలించారు. కేసు వివరాలను రాజేంద్రనగర్ డీసీపీ ఎస్.శ్రీనివాస్ మైలార్‌దేవుపల్లి పోలీస్ స్టేషన్‌లో వెలడించారు. ఆటోడ్రైవర్ అబ్దుల్ రవూఫ్‌ను ఈ నెల 2న జహంగీరాబాద్‌కు చెందిన జావెద్, మహ్మద్ ఆరీఫ్, అబ్దుల్లా హత్య చేసినట్లు గుర్తించారు. తన తమ్ముడు మృతికి అబ్దుల్ రవూఫ్ కారణంగా భావించి హత్యకు ప్రధాన నిందితుడు జావెద్ ప్రణాళిక రచించినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. రవి ఫుడ్‌కు చెందిన అర్ష బిస్కెట్ కంపెనీలో ఈ నెల 1న జరిగిన రూ.25 లక్షల చోరీలో కంపెనీలో పనిచేస్తున్న అనిల్ నాగోరావు కాంబ్లే నిందితుడని పోలీసులు గుర్తిం చారు. నిందితుడి నుంచి రూ.24 లక్షలు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించామని డీసీపీ తెలిపా రు.



సమావేశంలో ఏసీపీ రాజేష్, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ వెంచర్లకు అక్రమంగా మొరం తరలింపు

**కామారెడ్డి, సెప్టెంబర్ 5, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**
కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం ఇసన్నపల్లి గ్రామ శివారులో అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పర్లను గ్రామస్తులు అడ్డుకున్నారు. బ్రిడ్జి నిర్మాణం పేరుతో మొరం తవ్వి ప్రైవేట్ వెంచర్లకు విక్రయిస్తున్నారని వారు ఆరోపించారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**రాజేంద్రనగర్ ప్రతినిధి ఆగస్టు 05 తెలంగాణ పత్రిక.**
రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన శంషాబాద్ ఆర్ జి ఐ ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం శంషాబాద్ విమానాశ్రయ ఆర్‌ఓబి యూ టర్న్ వద్ద బైకును కారు ఢీకొనడంతో బైక్ పై వెనకాల కూర్చున్న పల్లమొని రాధిక తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యులు అప్పటికే ఆమె మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## రైతులను దగా చేస్తున్న ప్రభుత్వం

**-కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి**



**కామారెడ్డి ,సెప్టెంబర్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**
ధరణి పేరుతో రైతుల భూములను 22 ఏ నిషేధిత జాబితాలో చేర్చి గత ప్రభుత్వం దోపిడీకి పాల్పడితే ధరణి అంతు చూస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు పేరు మార్చి అదే మోసాన్ని కొనసాగిస్తోంది! అని కామారెడ్డి శాసనసభ్యులు కాటేపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. తాతల కాలం నుంచి అనుభవిస్తున్న భూములకు రాత్రికి రాత్రే వేరొకరి పేర్లు ఎలా వస్తున్నాయి? రైతులు తమ భూముల పత్రాలు పట్టుకుని రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ఎందుకు తిరగాలి ప్రభుత్వాలు మారినా రైతుల భూములపై అక్రమాలు మాత్రం ఆగడం లేదు. రైతులకు న్యాయం జరిగే వరకు నిజమైన హక్కుదారులకు వారి భూములు దక్కే వరకు22 ఏ నిబంధనను రద్దు చేసే వరకు బీజేపీ రైతుల పక్షాన పోరాడుతుందన్నారు.

## మెయింటెనెన్స్ పనులతో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఆత్మకూరు: సెప్టెంబర్ 05, (తెలంగాణ పత్రిక):**
ఆత్మకూరు సబ్‌స్టేషన్ పరిధిలో సబ్‌స్టేషన్ మెయింటెనెన్స్ , పీఎం సోలార్ కుసుమ్ పనులు చేపట్టనున్న నేపథ్యంలో నేడు (ఆదివారం )ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ విద్యుత్ అంతరాయం కారణంగా ఆత్మకూరు మండల కేంద్రంతో పాటు కామారం, గుడెపాడు, కొత్తగట్టు, మల్కపేట, తిరుమలగిరి, హౌస్‌బుజుర్గ్, కటాక్షపూర్ గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది. మెయింటెనెన్స్ పనుల దృష్ట్యా వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి, విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఏఈ ఆపరేషన్ ఎం. సుదర్శన్ ఒక ప్రకటనలో కోరారు.